


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ




సంపుటి-4 సంచిక-334 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ గురువారం 3, జులై 2025 హైదరాబాద్ పేజీ:16 వెల రూ. 6/-

# పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ పూర్తి చేయాలి

- 9-12 తరగతుల విధానంపై అధ్యయనం చేయండి
- కేంద్ర ప్రాయోజిత పథకాల నిధులు సాధించాలి
- యంగ్ ఇండియా రెసిడెన్షియల్
- స్కూల్స్ ప్రగతిపై నివేదిక సమర్పించాలి
- సీఎం రేవంత్ రెడ్డి

అక్షర విజేత, హైదరాబాద్:

పదో తరగతిలో ఉత్తీర్ణులైన ప్రతి ఒక్క విద్యార్థి తప్పనిసరిగా ఇంటర్మీడియట్ పూర్తి చేసేలా చూడాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పదో తరగతిలో పెద్ద సంఖ్యలో ఉత్తీర్ణత కనిపిస్తోందని%ూ% ఇంటర్మీడియట్ పూర్తయ్యే సరికి ఆ సంఖ్య గణనీయంగా తగ్గిపోవడానికి గల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు.విద్యా శాఖపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మంగళవారం సమీక్ష నిర్వహించారు. విద్యార్థి జీవితంలో ఇంటర్మీడియట్ దశ కీలకమైనందున.. ఆ దశలో విద్యార్థికి సరైన మార్గదర్శకత్వం లభించాల్సిన అవసరం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. ఇతర రాష్ట్రాల్లో 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు ఉంటుందని.. అక్కడ డ్రాపౌట్స్ సంఖ్య తక్కువగా ఉందని అధికారులు సీఎంకు తెలియజేశారు. ఇంటర్మీడియట్ వేరుగా.. 12వ తరగతి వరకు పాఠశాలలు ఉన్న రాష్ట్రాల్లో అధికారులు అధ్యయనం చేసి ఈ విధానంపై సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ విషయంలో విద్యా కమిషన్, ఆ విభాగంలో పని చేసే ఎన్జీవోలు, పౌర సమాజం సూచనలు, సలహాలను పరిగణనలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. ఇంటర్మీడియట్ విద్య మెరుగుకు అన్ని దశల్లో చర్చించి





## ఖర్గే సభను విజయవంతం చేయాలి

- డిప్యూటీ సీఎం భట్టి పిలుపు !
- గ్రామ శాఖ అధ్యక్షులతో మల్లికార్జున ఖర్గే ముఖాముఖి సమావేశం

అక్షర విజేత, హైదరాబాద్:

ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే 4న రాష్ట్రంలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా ఎల్బీ స్టేడియం వేదికగా భారీ బహిరంగ సభకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సభను విజయవంతం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఖర్గే పర్యటన నేపథ్యంలో ఈరోజు (బుధవారం) డిప్యూటీ సీఎం భట్టి రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు రోహిన్ రెడ్డిలతో కలిసి ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## తుది దశకు చేరిన కులగణన అధ్యయనం

### త్వరలో ప్రభుత్వానికి నివేదిక

అక్షర విజేత, హైదరాబాద్:



రాష్ట్రంలో చేపట్టిన కులగణన అధ్యయన నివేదికను త్వరలో ప్రభుత్వానికి అందించనున్నట్టు స్వతంత్ర నిపుణుల కమిటీ ఒక ప్రకటనలో తెలిపింది. బుధవారం జస్టిస్ సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల సంస్థలో సమా వేశమై తుది నివేదికపై చర్చించినట్టు పే ర్కొంది. కులగణనలో పేర్కొన్న 242 కులా లకు వెనుకబాటుతనం పై కంపొజిట్ బ్యాక్‌వర్డ్ నెస్ ఇండెక్స్ (సీబీఐ) సూచీని నివేదికలో పొందుపర్చామని పేర్కొన్నారు. సమావేశంలో నిపుణుల కమిటీ వైస్ చైర్మెన్ కంచ ఐలయ్య, కన్వీనర్ ప్రవీణ్ చక్రవర్తి, సభ్యులు ప్రొఫెసర్ శాంతా సిన్హా, డాక్టర్ సుఖ్‌దేవ్ థారోట్, డాక్టర్ హిమాన్షు, నిఖిల్ డే, ప్రొఫెసర్ భాంగ్య భుక్య, ప్రొఫెసర్ పురుషోత్తమ్ రెడ్డి, ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, కమిటీ కార్యదర్శి అనుదీప్ దూరిశెట్టి పాల్గొన్నారు.

## ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతల దోపిడీ

తీవ్రంగా మండిపడిన కేటీఆర్ !



## ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం

- ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- ఖర్గే పర్యటన విజయవంతం పై కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం



అక్షర విజేత ఖమ్మం:-

రాజకీయాల్లో ఉండాలనుకున్న ప్రతి నాయకునికి, ప్రతి కార్యకర్త కు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో బుధవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన పట్టణ,మండల,గ్రామ బూత్ స్థాయి అధ్యక్షులతో మల్లిఖార్జున ఖర్గే హైదరాబాద్ పర్యటన విజయవంతం పై దిశా నిర్దేశ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో పాటు పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామి రెడ్డి, ఖమ్మం జిల్లా ఇన్చార్జులు టిపిసిసి మాజీ అధ్యక్షులు డాక్టర్ శ్రవణ్ కుమార్ రెడ్డి, చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ..... ఏ స్థాయి నాయకుడైన ప్రజాభిమానం పొందాలంటే ముందుగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ లేకుండా ఏ వ్యవస్థలోనైనా రాణించడం కష్టమని తెలిపారు. జై భీం, జై బాపు, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఈ నెల 4వ తేదీన హైదరాబాద్ రానున్నారని తెలియజేశారు.ఖమ్మం జిల్లా నుండి అన్ని నియోజక వర్గాల్లో పట్టణ స్థాయి నుండి బూత్ స్థాయి అధ్యక్షులు వరకూ ఒకరికి ఒకరు సమన్వయ పరచుకొని జిల్లా నుండి భారీగా తరలి ఖర్గే పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

# తిలా పాపం తలా పిడికెడు!

అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించి పాలస్తీనాలో మారణహోమం సాగిస్తున్న ఇజ్రాయిల్‌కు వెన్నుదన్నుగా నిలుస్తున్న అనేక కార్పొరేట్ సంస్థల గుట్టును ఐక్యరాజ్యసమితి ప్రత్యేక పాత్రికేయుడు ఫ్రాన్సిస్కా అల్బనేస్ రట్టు చేశారు. జెనీవాలో గురువారం జరిగే విలేకరుల సమావేశంలో ఆయన దీనికి సంబంధించిన నివేదికను బయటపెట్టనున్నారు. ఇజ్రాయిల్‌కు మద్దతు ఇస్తున్న 48 కార్పొరేట్ సంస్థల్లో అమెరికా టెక్ దిగ్గజాలు మైక్రోసాఫ్ట్, గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబేట్, అమెజాన్ కూడా ఉండడం గమనార్హం. విచారణలో భాగంగా వెయ్యికి పైగా కార్పొరేట్ సంస్థల డేటాను విశ్లేషించారు.

**మేము సైతం అంటున్న మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబేట్, అమెజాన్ ఇజ్రాయిల్ మారణహోమానికి కార్పొరేట్ దిగ్గజాల చేయూత**



# ప్రతి నాయకునికి క్రమశిక్షణ ఎంతో ముఖ్యం



రాజ్యాంగ ఆవశ్యకతను మారుమూల గ్రామాల్లోకి చేరవేయడమే లక్ష్యంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ జై భీమ్, జై బాపు జై సంవిధాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని అన్నారు. ఇందులో భాగంగానే పార్టీలో కొత్తగా కార్యవర్గ కమిటీలను కూడా నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా నుండి బస్సులను ఏర్పాటు చేస్తున్నామని అత్యధిక మంది కార్యకర్తలు హాజరయ్యే విధంగా డివిజన్ బూత్ స్థాయి అధ్యక్షులు కృషి చేయాలని తెలిపారు. అంతేకాకుండా నేడు రాష్ట్రంలో బీఆర్ఎస్ తన మనుగడను కాపాడుకునే ప్రయత్నం చేస్తుందని అందుకు కోసం కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు దిగిందని విమర్శించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. పోలవరం బనకచర్ల ప్రాజెక్ట్ లపై బీఆర్ఎస్ చేసే ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని సెంటిమెంట్ తో మరో మారు రాష్ట్రంలో అలజడి సృష్టించాలని చూస్తున్నారని విమర్శించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నేడు తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. అనంతరం ఎంపీ రఘురామిరెడ్డి, టీపీసీసి మాజీ అధ్యక్షులు శ్రావణ్ కుమార్ రెడ్డి, శ్రీ చక్కిలం రాజేశ్వర్ రావు, దైద రవీందర్ లు మాట్లాడుతూ.... ఖమ్మం అంటేనే కాంగ్రెస్ అని రాష్ట్రంలో ఏ జిల్లా లో రాని మెజారిటీ ఖమ్మం జిల్లా నుండే వచ్చిందని అదే ఉత్సాహంతో 4వ తేదీన హైదరాబాద్ లో జరిగే ఖర్గే పర్యటన విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ లు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ అనే కార్యక్రమం ద్వారా ఈ దేశానికి ఒక గొప్ప సందేశాన్ని ఇవ్వబోతున్నామని దాన్లో భాగంగానే అఖిల భారత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హైదరాబాదులో పర్యటించనున్నారని అన్నారు. పట్టణ,డివిజన్, మండల, గ్రామ బూతు స్థాయి అధ్యక్షులు చురుకుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసనమండలి సభ్యులు బాలసాని లక్ష్మీనారాయణ, నగర వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుమ్మూరు దయాకర్ రెడ్డి, ఖమ్మం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, సయ్యద్ గౌస్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్,మిక్కిలినేని నరేంద్ర, సాధు రమేష్ రెడ్డి,నగర ఓబీసీ, ఐ యన్ టి యు సి, మైనారిటీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నరాల నరేష్,షేక్ అబ్బాస్, జిల్లా లోని అన్ని మండలాల నుండి విచ్చేసిన బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఖర్గే సభను విజయవంతం చేయాలి

దేశంలోనే తొలిసారిగా గ్రామ శాఖ అధ్యక్షులతో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నేరుగా ముఖాముఖి సమావేశం కానున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. ఇదే మొదటి ప్రయత్నంగా, ఈ వినూత్న కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్రానికే తొలి గౌరవం దక్కినట్టు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ తరహా కార్యక్రమాలను అనంతరం దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్టు వివరించారు. ఇంతటి ముఖ్యమైన సభ నేపథ్యంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

**డిప్యూటీ సీఎం పిలుపు..**

"సాయంత్రం 3 గంటలకల్లా రాష్ట్రవ్యాప్తంగా గ్రామ శాఖ అధ్యక్షులు, మండల శాఖ నేతలు, జిల్లా అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో సభకు హాజరై విజయవంతం చేయాలి. ఖర్గేతో ప్రత్యక్షంగా మాట్లాడే అరుదైన అవకాశం ఇది. అందరూ బాధ్యతగా తీసుకోవాలి. ఈ సమావేశం ద్వారా కాంగ్రెస్ పార్టీ బలంగా పునఃప్రారంభం అయ్యే సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. తెలంగాణకు ఇచ్చిన ఈ అవకాశాన్ని పార్టీ నేతలు సద్వినియోగం చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు.

# ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతల దోపిడీ

**అక్షర విజేత, హైదరాబాద్:**

ఫార్మాసిటీ భూములపై కాంగ్రెస్ నేతలు దోపిడి సాగిస్తున్నారంటూ, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తుంగలో తొక్కుతూ, రైతులని మోసం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు.కేటీఆర్ తన ట్వీట్‌లో సీఎం రేవంత్ రెడ్డి, ఇతర కాంగ్రెస్ నేతలపై తీవ్ర ఆరోపణలు చేశారు. ముఖ్యంగా హైదరాబాద్ ఫార్మాసిటీ ప్రాజెక్టు పేరుతో స్వాధీనం చేసుకున్న భూముల వ్యవహారంలో పలు అన్యాయాలు జరుగుతున్నాయని ఆరోపించారు. ప్రాజెక్టును రద్దు చేయకుండా, భూములపై కాంగ్రెస్ నేతలు తమ కళ్లుపెట్టారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో కలిసి వారు దోపిడీకి పాల్పడుతున్నారని ఆరోపించారు.ఫార్మాసిటీ కోసం భూములు ఇచ్చిన రైతులకు నష్టపరిహారంగా కేటాయించిన ఇండ్ల స్థలాలను కాంగ్రెస్ నాయకులు తమ పేర్లపై అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారంటూ కేటీఆర్ తీవ్ర విమర్శలు చేశారు. రైతులకు దక్కాల్సిన స్థలాలను అతి తక్కువ రేట్లకు బలవంతంగా కబ్జా చేస్తున్నారని ఆరోపిస్తూ, ఇది పూర్తిగా అన్యాయం, మోసం అని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధి కోసం భూములు సమర్పించిన రైతన్నల్ని కూడా వదలకుండా దోపిడీ చేయడం కాంగ్రెస్ పార్టీ నీచత్వానికి నిదర్శనమని మండిపడ్డారు. రైతుల పోరాట ఫలితాలను, వారి హక్కులను చీల్చిపోసేలా వ్యవహరించడాన్ని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరని హెచ్చరించారు.

# తిలా పాపం తలా పిడికెడు!

**అక్షర విజేత,న్యూఢిల్లీ :**

'ఇజ్రాయిల్ శాశ్వత ఆక్రమణలు, ఆయుధ తయారీదారులు, బడా కార్పొరేట్ సంస్థలకు అనువైన స్థలాలుగా మారాయి. వీటిపై పర్యవేక్షణ ఉండదు. వాటిలో జవాబు దారీతనం కూడా కన్పించదు. పెట్టుబడిదారులు, ప్రైవేటు-ప్రభుత్వ సంస్థలు ఎలాంటి ఆటంకాలు లేకుండా లాభపడతాయి' అని నివేదిక తెలియ జేసింది. కంపెనీలు కేవలం ఆక్రమణలకే పరిమితం కాలేదని, ఇజ్రాయిల్ ఆర్థిక వ్యవస్థలో కూడా వేళ్లూనుకుపోయాయని చెప్పింది. ఇజ్రాయిల్ మారణహోమం ఇప్పటికీ కొనసాగ డానికి కారణాలను నివేదిక వివరించింది.

**ఆయుధ సేకరణ కార్యక్రమంలో**

%ప్రపంచంలోని అతి పెద్ద ఆయుధ సేకరణ కార్యక్రమంలో భాగంగా ఇజ్రాయిల్ ఎఫ్-35 జెట్లను కొనుగోలు చేసింది. ఈ కార్యక్రమం కనీసం ఎనిమిది దేశాలకు చెందిన 1,600 కంపెనీలపై ఆధారపడింది. దీనికి అమెరికాకు చెందిన లాక్‌హీడ్ మార్టిన్ నేతృత్వం వహిస్తోంది. అయితే ఎఫ్-35 జెట్ విమానాల విడిభాగాలు వివిధ దేశాల్లో తయారవుతాయి. సైనిక రంగంలో ఇటలీకి చెందిన తయారీ సంస్థ లియోనార్డో ఎస్‌పీఏ ప్రధాన భాగస్వామి కాగా ఆయుధ ఉత్పత్తికి అవసరమైన రోబోటిక్ యంత్రాలను జపాన్ సంస్థ ఫనుక్ కార్పొరేషన్ సమకూరుస్తోంది. సాంకేతిక రంగంలోని కార్పొరేట్ దిగ్గజాలు కూడా ఓ చేయి వేస్తూ పాలస్తీనియన్ల బయోమెట్రిక్ డేటాను సేకరించడం, వాటిని నిల్వ చేయడం, ప్రభుత్వ పరంగా ఉపయోగించడం వంటి పనులు చేస్తున్నాయి. తద్వారా వివక్షాపూరితమైన ఇజ్రాయిల్ పాలనకు మద్దతు ఇస్తున్నాయి. మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్ సంస్థలు తమ క్లౌడ్, ఏఐ టెక్నాలజీలలో ఇజ్రాయిల్ ప్రవేశానికి అనుమతిస్తున్నాయి. దీని వల్ల ఇజ్రాయిల్ ప్రభుత్వ డేటా ప్రాసెసింగ్, నిఘా సామర్థ్యం పెరుగుతుంది.

**సాయపడుతున్న కంపెనీలు ఇవే**

ఇక అమెరికాకు చెందిక టెక్ కంపెనీ ఐబీఎం సైనిక, నిఘా సిబ్బందికి శిక్షణ ఇస్తోంది. దానితో పాటు ఇజ్రాయిల్ జనాభా, ఇమ్మిగ్రేషన్, బోర్డర్స్ అథారిటీ (పీఐబీఏ) కేంద్ర డేటాబేస్‌ను నిర్వహిస్తోంది. పీఐబీఏ పాలస్తీనియన్ల బయోమెట్రిక్ డేటాను భద్రపరుస్తుంది. 2023 అక్టోబరులో గాజాపై యుద్ధం మొదలైనప్పటి నుంచి అమెరికా సాఫ్ట్‌వేర్ వేదిక అయిన పలంటీర్ టెక్నాలజీస్ ఇజ్రాయిల్ సైన్యానికి మద్దతు పెంచింది. యుద్ధభూమిలో అప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకోవడానికి, డేటాను ప్రాసెస్ చేయడానికి, లక్ష్యాల జాబితాను రూపొందించడానికి ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానాన్ని ఈ కంపెనీ అందిస్తోంది. ఇజ్రాయిల్‌కు ప్రధానంగా సైనిక పరంగా లాక్‌హీడ్ మార్టిన్ (అమెరికా), లియొనార్డో (ఇటలీ), ఫనుక్ (జపాన్), సాంకేతికపరంగా ఐబీఎం, మైక్రోసాఫ్ట్, ఆల్ఫాబెట్, అమెజాన్, పలంటీర్ (అమెరికా), విద్యుత్ పరంగా చెవ్రాన్ (అమెరికా), గ్లెన్‌కోర్ (స్విట్జర్లాండ్), బీపీ (బ్రిటన్) మద్దతు ఇస్తున్నాయి. వీటితో పాటు క్యాట్, బుకింగ్.కామ్, రాడా, ఎయిర్‌మబన్మ్ (అమెరికా), హెడ్‌డీ (దక్షిణ కొరియా), వోల్వో (స్వీడన్), ఆర్బియా (మెక్సికో), బీఎన్‌బీ పరిబాస్ (ఫ్రాన్స్), బార్‌క్లేస్ (బ్రిటన్) కూడా ఇజ్రాయిల్‌కు సాయపడుతున్నాయి.

**పౌర సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తూ**

పాలస్తీనా ఆక్రమణ కోసం ఇజ్రాయిల్‌కు అవసరమైన పౌర సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేస్తున్న కంపెనీలను కూడా ఐరాస విలేకరి తన నివేదికలో చేర్చారు. వీటిలో క్యాటర్‌పిల్లర్, లియొనార్డో యాజమాన్యంలోని రాడా ఎలక్ట్రానిక్ ఇండస్ట్రీస్, దక్షిణ కొరియాకు చెందిన హెచ్‌డీ హ్యూండాయ్, స్వీడన్‌కు చెందిన వోల్వో గ్రూప్ ఉన్నాయి. ఇవి పాలస్తీనియన్ల ఆవాసాలను ధ్వంసం చేయడానికి, అలాగే వెస్ట్‌బ్యాంక్‌లో అక్రమ స్థావరాల అభివృద్ధికి భారీ యంత్రాలను సమకూరుస్తున్నాయి. అద్దె వేదికలైన బుకింగ్, ఎయిర్‌బన్మ్ కూడా ఇజ్రాయిల్ ఆక్రమిత ప్రాంతంలో ఆస్తులు, హోటల్ గదుల వివరాలను సేకరించి అక్రమ స్థావరాల ఏర్పాటుకు సాయపడుతున్నాయి.అమెరికాకు చెందిన డ్రమ్మండ్ కంపెనీ, స్విట్జర్లాండ్‌కు చెందిన గ్లెన్‌కోర్ కంపెనీ ఇజ్రాయిల్‌లో విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన బొగ్గును సరఫరా చేస్తున్నాయి. ఇక వ్యవసాయ రంగం విషయానికి వస్తే ఇజ్రాయిల్ అక్రమ ఔట్‌పోస్టులలో పాలస్తీనీయుల నుంచి స్వాధీనం చేసుకున్న భూముల నుంచి చైనాకు చెందిన బ్రైట్ డెయిరీ అండ్ ఫుడ్ సంస్థ ప్రయోజనం పొందుతోంది. నెటాఫిమ్ అనే కంపెనీ ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లోని జల వనరుల దోపిడీకి సాయపడుతోంది. గాజాపై జరుగుతున్న యుద్ధానికి నిధుల సమీకరణ కోసం ట్రెజరీ బాండ్లు కూడా తమ వంతు సహకారాన్ని అందిస్తున్నాయి. వడ్డీ రేటు ప్రీమియంను అదుపులో ఉంచడానికి ప్రపంచంలోని అతి పెద్ద బ్యాంకులు ఇజ్రాయిల్‌ను అనుమతిస్తున్నాయి.

**తెర వెనుక ఉన్నది ఈ కంపెనీలే**

ఇజ్రాయిల్‌కు చేయూత అందిస్తున్న కంపెనీల వెనుక అమెరికాకు చెందిన బహుళజాతి పెట్టుబడి సంస్థలైన బ్లాక్‌రాక్, వాన్‌గార్డ్ ఉన్నాయని నివేదిక తెలిపింది. ప్రపంచంలో అత్యధిక ఆస్తులున్న బ్లాక్‌రాక్ కంపెనీకి పలు కంపెనీలలో వాటాలు ఉన్నాయి. ప్రపంచంలో అత్యధిక ఆస్తులను కలిగి ఉన్న రెండో అతి పెద్ద సంస్థ వాన్‌గార్డ్ కూడా అనేక కంపెనీలలో సంస్థాగత ఇన్వెస్టర్‌గా కొనసాగుతోంది. అనేక విదేశీ ఆయుధ కంపెనీలకు యుద్ధం ఓ లాభదాయకమైన వెంచర్‌గా మారింది. ఇజ్రాయిల్ సైనిక వ్యయం 2023, 2024 మధ్య 65 శాతం పెరిగి 46.5 బిలియన్ డాలర్లకు చేరింది. ఆయుధాలు, సాంకేతికత, మౌలిక సదుపాయాలకు సంబంధించిన రంగాలలో ఉన్న అనేక కంపెనీల లాభాలు 2023 అక్టోబర్ నుండి బాగా పెరగడం గమనార్హం. టెల్ అవీవ్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కూడా అసాధారణ రీతిలో 179 శాతం మేర లాభపడింది.

# పదో తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ పూర్తి చేయాలి

శాసనసభలోనూ చర్చకు పెడతామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల చేరికతో పాటు వారి హాజరుపైనా దృష్టిపెట్టాలన్నారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నమూనాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రతి పాఠశాల ఆవరణలో భారీ జాతీయ జెండా ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పాఠశాలల నిర్మాణం ప్రక్రియను వేగవంతం చేయాలని , నిర్మాణాల ప్రగతిపై ప్రతి వారం తనకు నివేదిక సమర్పించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రతి నియోజకవర్గంలో బాలురకు ఒకటి, బాలికలకు ఒకటి యంగ్ ఇండియా రెసిడెన్షియల్స్ స్కూళ్ల నిర్మాణాలను చేపడతామన్నారు. ఇప్పటికే ఒక్కో పాఠశాలకు సంబంధించి స్థల సేకరణ పూర్తయినందున, రెండో పాఠశాలకు సంబంధించిన స్థల గుర్తింపు, సేకరణ ప్రక్రియపై దృష్టి సారించాలని సీఎం ఆదేశించారు.వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వ విద్యాలయం నిర్మాణ నమూనాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిశీలించారు. పలు మార్పులను సూచించారు. సాధ్యమైనంత త్వరగా టెండర్ల ప్రక్రియను పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కేశవరావు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, విద్యా శాఖ కార్యదర్శి యోగితా రాణా, ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ బాలకిష్టారెడ్డి, సాంకేతిక విద్యా శాఖ కమిషనర్ శ్రీదేవసేన, విద్యా శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిత, జేఎన్టీయూ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు



**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**

**-రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో రోడ్డు, డ్రైనేజ్ నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**



**అక్షర విజేత ఖమ్మం:-**

నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రి బుధవారం రఘునాథపాలెం మండలం చిమ్మపూడి గ్రామంలో పర్యటించి ఎస్సీ కాలని నందు 80 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు, 4 కోట్ల 95 లక్షలతో చిమ్మపూడి నుండి పండితాపురం సంత వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు, కోటి 50 లక్షలతో చిమ్మపూడి నుండి మంచుకొండ వరకు నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గ్రామంలో గుడిసెల్లో ఉండే నిరుపేదలను మొదటి విడత క్రింద ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, ఎదుగుదలను నిరంతరం మానిటరింగ్ చేయాలని, పెండింగ్ అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని అన్నారు. దశల వారీగా ఊరిలో పూరి గుడిసే లేకుండా అర్హులందరికీ ఇండ్లు అందించాలని, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందాలని అన్నారు. 12 వేల కోట్ల రూపాయలతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, 25 వేల కోట్లతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, 9 వేల కోట్ల రైతు భరోసా, 33 కోట్లతో చేనేత రుణమాఫీ చేశామని అన్నారు. గతంలో చిమ్మపూడి గ్రామానికి రోడ్డు లేదని, ప్రస్తుతం అటువంటి మౌళిక వసతుల కల్పన పనులు పూర్తి చేశానని అన్నారు. ప్రజల పిల్లలు చదువుకునేందుకు రఘునాథపాలెం మండలంలో స్వామి నారాయణ స్కూల్, సమీకృత గురుకుల పాఠశాలలు ఏర్పాటు అవుతున్నాయని, విద్య ద్వారానే పేదరికం దూరం అవుతుందని, పిల్లలకు తప్పనిసరిగా చదువు చెప్పించాలని అన్నారు. బుగ్గ వాగు ప్రాజెక్టు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించేలా కార్యాచరణ చేపట్టామని అన్నారు. గ్రామాలు పచ్చగా, పరిశుభ్రంగా ఉండాలని, అందరూ సంతోషంగా, ఆనందంగా వుండాలని మంత్రి అన్నారు. సమస్యలు ఒక్కొక్కటిగా అన్నిటినీ పూర్తి చేస్తామన్నారు. పేదలకు, రైతులకు, భవిష్యత్తులో పిల్లలకు ఏం కావాలి ఆలోచించుకొని మంచి కార్యక్రమాలు చేపట్టి, గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలన్నారు. కుల, మత, రాజకీయలకతీతంగా అందరూ సామరస్యంగా వుండాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జెడ్పీ సిఈఓ దీక్షా రైనా, ఆర్డీఓ నరసింహా రావు, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, ఆర్ అండ్ బి ఇఇ పవార్, రఘునాథపాలెం మండల తహసీల్దార్ శ్వేత, ఎంపిడివో అశోక్ కుమార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాశమైలారం ప్రమాద ఘటనపై కమిటీ ఏర్పాటు..




**అక్షర విజేత, హైదరాబాద్:**

పాశమైలారం పేలుడు ఘటనపై తెలంగాణ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. సిగాచీ ఫ్యాక్టరీలో జరిగిన పేలుడు ఘటనపై విచారణకు నలుగురు నిపుణులతో కమిటీ ఏర్పాటు చేసింది. ప్రమాదానికి గల కారణాలను గుర్తించి నెల రోజుల్లో రిపోర్ట్ ఇవ్వాలని ప్రభుత్వం ఆదేశించింది. నిపుణుల కమిటీ చైర్మన్?గా బి. వెంకటేశ్వర్, సభ్యులుగా ప్రతాప్ కుమార్, సూర్యనారాయణ, సంతోష్?లను ప్రభుత్వం నియమించింది. బి. వెంకటేశ్వర్ నేతృత్వంలోని కమిటీ ప్రమాదానికి గల కారణం ఏంటి..? కంపెనీ అన్ని నిబంధనలు పాటించిందా లేదా అన్న అంశాలపై నిపుణుల కమిటీ విచారణ చేసి ప్రభుత్వానికి రిపోర్ట్ అందజేయనుంది. ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం చర్యలు తీసుకోనుంది.

## రాత్రి పగలు తేడా లేకుండా దారుణాలకు ఒడిగడుతున్న దుండగులు

**జన్మదిన వేడుకలు జరుపుకున్న శుభ సందర్భంలోనే ఇంటికి చేరుకొని చూసేసరికి చోరీ**



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ సర్కిల్ అత్తాపూర్ ఓ ఇంట్లో బుధవారం చోరీ జరిగింది. ఈ చోరీలో పెద్ద ఎత్తున నగలు, 21 తులాల బంగారం, 1 లక్షల రూపాయలు నగదు ఎత్తుకెళ్లిన దొంగలు అపహరణకు గురయ్యాయని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే.. రాజేంద్రనగర్ సర్కిల్ హైదగూడలో కృష్ణానగర్ కాలనీలో సప్న అనే మహిళ ఇంటికి తాళం వేసి తన కుమారుడు జన్మదిన సందర్భంగా లింగంపల్లి పుట్టింటికి వెళ్లిన సమయంలో పక్క రిక్కీ నిర్వహించిన దుండగులు కుటుంబ సభ్యులతో బయటికి వెళ్లాలని. దుండగులు పక్కా సమాచారంతో దొంగతనానికి పాల్పడినట్టు తెలుస్తుంది ఆమె తిరిగి వచ్చేసరికి ఇంటి తాళం పగలగొట్టి బెడ్ రూమ్ డోర్ తాళం పగలగొట్టి బీరువాలో భద్రపరిచిన 21 తులాలు బంగారం నగలు, 1లక్ష రూపాయలు నగదును దుండగులు ఎత్తుకెళ్లారని వాపోయింది. బోరున విలపిస్తూ 100కు డయల్ చేసింది. ఘటనా స్థలానికి చేరుకున్న స్థానిక పోలీసులు చిందరవందరగా పడి ఉన్న బీరువా సహా ఇంట్లోని వస్తువులు అన్నింటిని నిషితంగా పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే, ఇటీవల కాలంలో పగలు రాత్రి అని తేడా లేకుండా పలు ఇళ్లల్లో దొంగతనాలు జరుగుతుండడంతో ప్రజలు తీవ్ర బెంబేలెత్తుతున్నారు. పట్టణంలోని శివారు ప్రాంతాలే కాకుండా నడిబొడ్డులో కూడా ఇలాంటి ఘటనలు తరచూ చోటు చేసుకుంటుడంతో పోలీసుల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రజలు, పోలీసులు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఇండ్లలో నుంచి యాత్రలకు వెళ్లిన కొన్ని రోజులపాటు ఇల్లును విడిచి వెళ్లిన పోలీసులకు సమాచారం ఇయ్యాలని తెలిపారు

## ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా అజ్మత్ ఖాన్‌కు ఘన సన్మానం



అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ప్రపంచ క్రీడా జర్నలిస్టుల దినోత్సవం సందర్భంగా ప్రముఖ క్రీడా జర్నలిస్టు అజ్మత్ ఖాన్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, "అజ్మత్ ఖాన్ క్రీడలపై చూపిన అభిరుచి, అంకితభావం అత్యంత ప్రశంసనీయమైనది. ఆయన జర్నలిజం ద్వారా ఎంతో మంది క్రీడాకారులకు గుర్తింపు లభించింది. ఇలాంటి వ్యక్తుల సేవలకు మరింత గుర్తింపు రావాల్సిన అవసరం ఉంది," అని తెలిపారు. ఈ కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని, యువ జర్నలిస్టులకు మార్గదర్శకంగా ఉంటుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డి.వై.ఎస్.ఓ పవన్ కుమార్, పేట అధ్యక్షులు విద్యాసాగర్ రెడ్డి, టీజీ పేట గోపిరెడ్డి రాజేందర్, సాయిలు, ప్రశాంత్, ఫరూక్, వినోద్ నాయక్, వినోద్ రెడ్డి పాల్గొన్నారు.

## జాతీయ బిసి సంక్షేమ సంఘం చందంపేట మండల ప్రధాన కార్యదర్శిగా నడింపల్లి సత్యం గౌడ్ ఎంపిక



అక్షర విజేత దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండల ప్రధాన కార్యదర్శిగా నడింపల్లి సత్యం గౌడ్ ను బిసి సంక్షేమ సంఘం రాష్ట కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేసారు... ఈ సందర్భంగా నడింపల్లి సత్యం గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట, జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు నామీద నమ్మకము ఉంచి బాధ్యతలు అప్పగించినందుకు గ్రామ గ్రామానా బిసి ల ని చైతన్యం చేస్తూ కమిటీల నిర్మాణం స్థానిక సంస్థ ఎన్నికల్లో బిసిలకు 42 శాతం రిజర్వేషన్‌ల సాధనకోసం నావంతుగా కృషి చేస్తానని తెలిపాను.

## ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి బీఆర్ఎస్వీ.

అక్షర విజేత దేవరకొండ



దేవరకొండ ప్రభుత్వ విద్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలని బీఆర్ఎస్వీ దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బీఆర్ఎస్వీ బడి బాట కార్యక్రమం నిర్వహించారు. దేవరకొండ మోడల్ స్కూల్ను సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్నవర్షాల నేపథ్యంలో ప్రజలు, అధికారులు,సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి




**జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్**

అక్షర విజేత కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా నదులు, వాగులు, చెరువులు పొంగిపొర్లే అవకాశం ఉంది. రోడ్లపైకి నీరు చేరే పరిస్థితులు ఏర్పడవచ్చు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని, బయటకు రావాల్సి వస్తే అప్రమత్తంగా ఉండాలని, అదేవిధంగా అధికారులు మరియు సిబ్బంది కూడా అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. సెల్ఫీలు తీసుకోవడానికి పొంగిపొర్లుతున్న వాగులు, చెరువులు, నదుల వద్దకు వెళ్లి ప్రమాదాలకు లోనుకావద్దని ఆయన సూచించారు. విపత్కర పరిస్థితులు తలెత్తినప్పుడు ప్రజలు తక్షణమే జిల్లా కలెక్టరేట్‌లో. లేదా ఆర్డీవో కార్యాలయాల్లో. ఏర్పాటు చేసిన హెల్ప్‌లైన్ నంబర్లకు, లేదా తమ మండల తహసీల్దార్, ఎంపీడీవో కార్యాలయాలకు కాల్ చేసి సమాచారం అందించి సహాయం పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. జిల్లా అధికారులు, డివిజన్ స్థాయి అధికారులు మరియు అన్ని మండల అధికారులు అప్రమత్తంగా ఉండి, వర్షాల కారణంగా ఏర్పడే పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. ఎలాంటి అత్యవసర పరిస్థితులు ఏర్పడిన సందర్భంలో సంబంధిత రెవెన్యూ, పోలీసు, రోడ్లు, మున్సిపల్ మరియు పంచాయతీ శాఖలతో సమన్వయం చేసుకుని తక్షణమే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రస్తుతం పడుతున్న వర్షాల సందర్భంలో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండటాన్ని అలవాటుగా చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమయంలో వర్షాలకు తీసుకునే ముందు జాగ్రత్తలు, అప్రమత్తత చర్యలు రాబోయే గోదావరి వరదల సమయంలో కూడా ఉపయోగపడతాయని, ఎప్పుడైనా వచ్చే వరదలకు సకాలంలో స్పందించడానికి అధికారులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండే విధంగా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. ప్రమాదాలను నివారించడానికి అధికారులు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# మాధవనగర్ నుండి తిమ్మరాయం పేట వెళ్లే దారికి మొరం సాంక్షన్ చేసిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి



**కృతజ్ఞతలు తెలియజేసిన రైతులు**

అక్షర విజేత నర్సంపేట

నర్సంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి చెన్నారావుపేట మండలం ఎల్లయ్య గూడెం, మాధవ నగర్ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమంలో గత 12 సంవత్సరాల నుండి మాధవ నగర్ కాలనీ నుండి తిమ్మారావుపేట చెరువు వరకు నక్షబాట ఎల్లయ్యగూడెం జల్లి తిమ్మారావుపేట శివారు మధ్యలో ఉన్న రోడ్డు వర్షాలకు ప్రతి సంవత్సరం బురదతో రైతులు నానా కష్టాలు పడుతు ఎమ్మెల్యే శంకుస్థాపన చేసే విషయం తెలిసి రైతులందరూ 72 మంది రైతులు దరఖాస్తు మంచాల సారయ్య చేతులమీదుగా వినతి పత్రం అందించగాఎమ్మెల్యే వెంటనే స్పందించి గత నాలుగు రోజుల తర్వాత జెసిపి పెట్టి మొరం పోయి ఇస్తానన్న విషయం చెప్పగానే రైతులు ఆనందంతో గత పది సంవత్సరాల క్రితం ఇండిపెండెంట్ అభ్యర్థి మాధవ రెడ్డి ఉన్నప్పుడు 300 టిప్పులు మొరం పోపించి మరల 10 సంవత్సరాల తర్వాత తనే మళ్లీ మొరం పోయిస్తానని మాట ఇచ్చిన విషయం రైతులు ముచ్చటిస్తూ ఆనంద పడ్డారు. ఈ కార్యక్రమంలో మంచాల సారమ్మ తన ఇంటి నిర్మాణం కోసం కొంత సిమెంట్ అడగక వెంటనే మంజూరు చేసి ప్రజల మనిషి అనినిరూపించుకున్నాడు. అడిగిన వెంటనే కాదనకుండా ప్రజల బాగోగులు తన బాగోగులుగా చూసుకుంటూ 72 మంది రైతుల విన్నపాన్ని విని వెంటనే నాలుగు రోజుల్లో రోడ్డు మరమ్మత్తు కు మొరం పోయి ఇస్తానన్న ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన సమాచార హక్కు చట్టం వరంగల్ జిల్లా అధ్యక్షుడు కాట కుమారస్వామి. ఈ కార్యక్రమంలో మంచాల సారయ్య ,చిలుకూరి వీరస్వామి, రూపిక వెంకన్న,వంగపండ్ల కట్టయ్య, దొంతర బోయిన కొమ్మాలు, నల్లకుంట్ల వెంకన్న , దొంతర బోయిననరేష్ , బొల్ల బ్రహ్మయ్య, మంచాల సమ్మయ్య,గరిక రామ్మూర్తి, నాగమల్లు, వంగపండ్ల శ్రీను,ఏడాకుల మల్లయ్య, వంగపండ్ల రమేష్ ,ఏడాకుల కొమురయ్య, నడ్డికట్టయ్య,మంచాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ మున్సిపాలిటీ పరిధిలో రూ.3.65 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**మెప్మా ఫుడ్ ఫెస్టివల్ సందర్శించిన ఎమ్మెల్యే**

**మహిళా సంఘ సభ్యులకు 3కోట్ల 53 లక్షలు రుణాలకు చెక్కు అందజేత.**



అక్షర విజేత మెదక్

మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావుఅభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. బుధవారం మెదక్ పట్టణంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన స్థానిక శాసన సభ్యులు మైనం పల్లి రోహిత్ రావు. ఈ సందర్భంగా మైనం పల్లి రోహిత్ రావు మాట్లాడుతూ మెదక్ నియోజకవర్గాన్ని అభివృద్ధిపరిచేందుకు 30 కోట్ల రూపాయల తో మెదక్ చర్చి, అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేశామన్నారు. ఈరోజు మెదక్ మున్సిపాలిటీ పరిధిలో. 03 కోట్ల 65 లక్షలు రూపాయలతో సుభాష్ నగర్ కాలనీలో కోటి 40 లక్షల రూపాయల తో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ కు శంకుస్థాపన చేశామని,2 కోట్ల 13 లక్షల వ్యయంతో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చర్చిలో మేన్ గేట్ నుండి చర్చి వరకు సెంట్రల్ లైటింగ్ సిస్టం, ఇతర అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినట్లు వివరించారు. 8 లక్షల రూపాయల వ్యయంతో వెంకట్రావు నగర్ కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సిస్టంనిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. వచ్చే నాలుగేళ్లలో మెదక్ నియోజకవర్గ రూపురేఖలు మారుస్తామన్నారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలతో అభివృద్ధి దిశగా ముందుకు పోతున్నామన్నారు. అనంతరం మున్సిపాలిటీలో శానిటేషన్ వర్కర్లకు శానిటేషన్ పరికరాలు రైన్ కోట్స్, మాస్కులు, పంపిణీ చేశారు



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, మాజీ కౌన్సిలర్స్,ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# 4న హైదరాబాద్ నగరానికి ఖర్గే రాక

**-కార్పొరేటర్లు, డివిజన్ కోఆర్డినేటర్లు, డివిజన్ అధ్యక్షులతో సన్నాహక సమావేశం..**

**-హాజరైన పరమేశ్వర్‌రెడ్డి, కో ఆర్డినేటర్లు..**

అక్షర విజేత, ఉప్పల్ కాప్రా:

మేడ్చల్ జిల్లా పరిధిలోని ఉప్పల్, చెర్లపల్లి,కాప్రా, డివిజన్లలో జై బాపు, జై భీం, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే ఈనెల 4న నగరానికి రానున్నారు.ఈ సందర్భంగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులతో నిర్వహించిన సన్నాహక సమావేశం బుధవారం జరిగింది. జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ,కో ఆర్డినేటర్లు గజ్జలకాంతం ,శశికళయాదవ్ ,మిథున్ రెడ్డి హాజరై మాట్లాడారు. వార్డు, గ్రామ కమిటీ అధ్యక్షులతో కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే ఈ ఆత్మీయ సమ్మేళనంలో కలువనున్నట్టుగా తెలిపారు. అనంతరం జరిగే బహిరంగ సభలోను ఖర్గే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతారన్నారు.జాతీయ అధ్యక్షులు తొలిసారిగా రాష్ట్రానికి వస్తున్నట్టుగా చెప్పారు. గ్రామ, వార్డు కమిటీలను ఒక జాతీయ అధ్యక్షులుకలువడంచరిత్రలోనిలిచిపోతుందన్నారు. ఈకార్యక్రమాన్నివిజయవంతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని కోరారు. ఈకార్యక్రమంలఉప్పల్,చెర్లపల్లి,



కాప్రా కార్పొరేటర్లు బొంతు శ్రీదేవి ,రజిత పరమేశ్వర్ రెడ్డి,స్వర్ణరాజ్ శివమణి ,ఉప్పల్ నియోజకవర్గ డివిజన్అధ్యక్షులుబకారంలక్ష్మణ్ ,రఫీక్ ,విజయ్,శ్రీకాంత్ గౌడ్,కోలేపాక అంజన్న,కాప్రా సాయి గౌడ్,కాశెట్టి ప్రసాద్,సింగి రెడ్డి వెంకట్ రెడ్డి,నాగ శేషు,ఉప్పల్ యూత్ అధ్యక్షుడు ఆకారపు అరుణ్,మరియు కోఆర్డినేటర్లు సీత రామ్ రెడ్డి ,రాజేందర్ ,సింగి రెడ్డి ధన్పాల్ రెడ్డి,అంజి రెడ్డి ,బజారు జగన్నాథ్ గౌడ్,ప్రకాష్ రెడ్డి,రఘుపతి రెడ్డి ,రామకృష్ణ పాల్గొన్నారు.

---

# 111 జీవోకు తూట్లు

నిబధనలకు విరుద్దంగా భారీ రిసాట్స్ నిర్మాణం

ఏదేచ్ఛగా నిర్మాణాలు నిద్రావస్థలో అధికారులు



అక్షర విజేత రాజేంద్రనగర్

రాజేంద్రనగర్ గండిపేట్ మండలం మీర్జాగూడా గ్రామ పరిధిలో త్రిబుల్ వన్ జీవోకు విరుదంగా భారీ రిసాట్స్ షెడ్డు నిర్మాణం ఏధేచ్ఛగా సాగుతుంది. ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ఇష్టానుసారంగా నిర్మాణం చేపడుతున్నారు. నార్సింగి మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులను ప్రసన్నం చేసుకుని దర్జాగా నిర్మాణం చేపడుతున్నారని ఆరోనలు ఉన్నాయి.అధికారులు తమ ఖజానాను నిమొకుంటూ, ప్రభుత్వ ఆధాయానికి భారీగా గండి కొడుతున్నారు.సామాన్యులకు అన్ని నిబంధనలు ఉన్నాయా లేవా అని ఆరాతీసి ముచ్చేమటలు పట్టించే అధికారులు ఇంత పేద్ద షెడ్డు నిర్మాణం జరుగుతున్నా అటు వైపు కన్నెత్తి చూడడం లేదంటున్నారు, అక్కడి ప్రజలు.ప్రభుత్వ నిబంధనలు వీళ్లకు వర్తించావా అని అక్కడి ప్రజలు ప్రశ్నిస్తున్నారు.లంచాల మోజులో పడి అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని బహిరంగ ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు ఈ అక్రమ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు లేనిపక్షంలో ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరిస్తున్నారు.

# రికార్డులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్ విక్టర్

రైతుల భూవివాద సమస్యలను వెంటనే పరిష్కరించాలి



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని అడిషనల్ కలెక్టర్ విక్టర్ సందర్శించారు. అనంతరం రెవెన్యూ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూభారతి ద్వారా రైతుల భూ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ఇందిరమ్మ ఇండ్ల కొరకు లబ్ధిదారులకు ఇసుక వేబిళ్లను అందజేయాలని, అక్రమ ఇసుక రవాణాకు పాల్పడకుండా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ వేణుగోపాల్, డిప్యూటీ తహసిల్దార్ భరత్, ఆర్ఐ రవీందర్ నాథ్ రెవెన్యూ సిబ్బం తదితరులు పాల్గొన్నారు.

# శుభాభినందనలు తెలిపిన ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



అక్షర విజేత, దుండిగల్

దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్టిఫికేషన్ అందుకున్న సందర్భంగా ఎమ్మెల్యే ని వారి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దూలపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం 5 ఏళ్లుగా ప్రజాప్రయోజనాలకే కట్టుబడి, ఉత్తమ పాలనతో నిరంతరంగా సేవలందించడంతో, 9001:2015 మరియు ఇంటర్నేషనల్ సర్టిఫికేషన్ ను అందుకోవడం గర్వకారణమని ఎమ్మెల్యే శ్రీ కె.పి.వివేకానంద్ పేర్కొన్నారు.1960లో స్థాపితమైన ఈ బ్యాంక్, గత 5 సంవత్సరాల్లో అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది. 2019లో రూ.24.85 కోట్ల డిపాజిట్లు ఉండగా, 2024 నాటికి ఇవి రూ.56.82 కోట్లకు పెరిగాయి. అప్పుల జారీ రూ.21.22 కోట్ల నుంచి రూ.32.26 కోట్లకు, ఆస్తుల విలువ రూ.2.9 కోట్ల నుంచి రూ.9.97 కోట్లకు, లాభాలు రూ.53 లక్షల నుంచి రూ.1.25 కోట్లకు పెరిగినట్లు తెలిపారు.ఈ బ్యాంక్ కు చెందిన రెండు భవనాలు మరియు ఐదు గోదాముల ద్వారా వార్షికంగా రూ.1.53 కోట్ల అద్దె ఆదాయం లభిస్తోంది. ఈ భవనాలు నాబార్డ్ నుండి రుణంగా పొందిన నిధులతో నిర్మించబడ్డాయి. ప్రస్తుతం బ్యాంక్ నెలకు రూ.1.19 లక్షల %జువీ×% చెల్లిస్తోంది.ప్యాక్స్ నిర్వహణ వ్యవస్థ రైతులకు మరియు ఖాతాదారులకు ప్రయోజనకరంగా అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తోందని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ బ్యాంక్ అభివృద్ధి ఇతర ప్యాక్స్‌కు ప్రేరణగా నిలుస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు నరేంద్ర రాజు, వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి,డైరెక్టర్లు సిహెచ్ మధుసూదన్, పి. మల్లేష్, జి. కృష్ణ యాదవ్, డి. నరేందర్, బి. మధుసూదన్, ఎం. మదన్ రావు, ఏ. సత్యనారాయణ, సీఈవో శ్రీ కృష్ణ, మరియు ఇతర మేనేజ్మెంట్ సభ్యులు పాల్గొన్నారు.

# జమలాపురం దేవాలయ ప్రాంగణంలో వనమహోత్సవం



అక్షర విజేత ఎర్రుపాలెం:

దేవాదాయ శాఖ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానములో వనమహోత్సవకార్యక్రమం నిర్వహించారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని జమలాపురం లో వేంచేసియున్న ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో కమిషనర్ ఆదేశాల అనుసారం ప్రకారం బుధవారం ఆలయ కార్య నిర్వహణ కొత్తూరు జగన్మోహన్రావు, అర్చకుల ఆధ్వర్యంలో వివిధ రకాల మొక్కలైన మామిడి, రావి, ఉసిరి,వేప,మారేడు జాతికి చెందిన మొక్కలను నాటినట్లు ఆలయ అధికారులు తెలియజేశారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల శ్రీనివాస్ శర్మ,ఆలయ పర్యవేక్షకురాలు కె విజయ కుమారి, అర్చకులు, సిబ్బంది ఈ వనమహోత్సవం లో పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం

కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని ఆకస్మిత తనిఖీ చేసిన

మండల ప్రత్యేక అధికారి సాగర్

మండల తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి



అక్షర విజేత గజ్వేల్ :

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండల కేంద్రంలో ఉన్న కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని మండల ప్రత్యేక అధికారి సాగర్ అసిస్టెంట్ డైరెక్టర్ హ్యాండ్లూమ్ టెక్స్టైల్, మండల తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి ఆకస్మిత తనిఖీ చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్నటువంటి వంటగది భోజనశాల స్టోర్ రూమ్ లను పరిశీలించారు. త్రాగునీటిని పరిశీలించడంతోపాటు విద్యార్థుల ఆరోగ్య సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భోజనం పరిశుభ్రత శానిటేషన్ భౌతిక వసతుల గురించి మరియు వైద్య సౌకర్యాల పై ఆరా తీశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి వంట సిబ్బందిని మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తక్షణ అవసరాల నిమిత్తం ఆర్. ఓ నీళ్ల సదుపాయం, డైనింగ్ హాల్ ఫర్నిచర్, గ్రౌండ్ లెవెల్, డ్రైన్ సిస్టమ్ ఏర్పాటుకు ప్రపోజల్ పెట్టినట్టు తెలిపారు. పాఠశాలలలో ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని విద్యార్థులతో అన్నారు. మండల ప్రత్యేక అధికారి సాగర్, తహసిల్దార్ ప్రవీణ్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించడమే ప్రభుత్వం యొక్క లక్ష్యమని మంచిగా చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి అశోక్, మండల విద్యాధికారి వెంకటరాములు, వైద్యాధికారి దీప స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనం అదుపుతప్పి యువకులు మృతి




అక్షర విజేత మల్యాల కొండగట్టు

మల్యాల మండల కేంద్రానికి చెందిన జడ గణేష్,దయ్యాల రాజ్ కుమార్ మంగళవారం కొడిమ్యాల మండలం నల్గొండ మూలమలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపుతప్పి చెట్టుకు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు.





# మార్కెట్ యార్డ్‌ను పరిశీలించిన.. ఏఎంసీ బండారు



అక్షర విజేత ఎర్రుపాలెం:

మండల కేంద్రమైన వ్యవసాయ మార్కెట్ యార్డుకు మౌలిక సదుపాయాల కల్పనల్లో భాగంగా మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండ నరసింహారావు బుధవారం స్థానిక నాయకులుతో కలిసి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సూచనలు మేరకు యార్డు మౌలిక సదుపాయాలకు కావలసిన పనులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. యార్డును అభివృద్ధి చేయటానికి చైర్మన్ అదేవిధంగా పాలకవర్గం అనుమతితో సంబంధిత అధికారులతో మాట్లాడి అంచనాలను తయారు చేసి కొలతలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మీడియా ఇన్చార్జి వివిధ అనుబంధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

# బస్వరాజ్ పల్లి గ్రామంలో ఘనంగా పెద్దమ్మ తల్లికి మొక్కులు

అక్షర విజేత, గణపురం:



గణపురం మండలం బస్వజు పల్లి గ్రామంలోని ప్రజలు ఘనంగా పెద్దమ్మ తల్లికి మేకపోతులతో డప్పు సప్పులతో గ్రామ ప్రజలందరూ కలిసి బస్వరాజు పల్లి గ్రామ పెద్దల సమక్షంలో సంబరంగాపెద్దమ్మ తల్లి మొక్కులు చెల్లించడం జరిగింది . గ్రామంలోని ప్రజలందరూ సుఖ సంతోషాలతోటి పాడిపంట అభివృద్ధి చెంది అందరూ ఆరోగ్యంతో ఉండాలని పెద్దమ్మ తల్లికి మొక్కులు సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కట్ల మల్లయ్య, జీడిపల్లి రాజేశ్వరరావు, అల్లం బాబు, కట్ల రవీందర్,చెరుకు సదానందం ,బూర లక్ష్మణ్ ,మార్త శ్రీనివాస్, బూర యాదగిరి, అజ్మీర రమేష్, మాజీ సర్పంచ్ చెరుకు కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ భవిత సుధాకర్, రాజేందర్ గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కమిటీ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ కు సన్మానం



అక్షర విజేత నర్సంపేట

సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మరియు సూర్యాపేట జిల్లా కమిటీ సభ్యులు వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను మర్యాద పూర్వకంగా శాలువా కప్పి సన్మానం చేశారు.వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు ద్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు ను సూర్యాపేట జిల్లా తిరుమలగిరి పట్టణంలో కలుసుకొని బిసి ఉద్యమం, వివిధ సమస్యలపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు నా ఉద్యమ పోరాట కార్యక్రమాలను గుర్తు చేస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న నాయకత్వంలో వరంగల్ జిల్లాలో బీసీ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అదేవిధంగా సూర్యపేట జిల్లా బీసీ సంక్షేమ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా శాలువాతో గౌరవించడం జరిగిందని ద్యాగల శ్రీనివాస్ తెలిపారు. సన్మానించిన వారిలో సూర్యాపేట జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం, వంగరి సోమకృష్ణ, మాలిపురం పద్మశాలి సంఘం అధ్యక్షులు మద్దూరు శంకరయ్య, వరంగల్ జిల్లా కార్యదర్శి చెన్నూరు రవి ముదిరాజ్, లింగాల సాంబయ్య, బి శ్రీనివాస్, ఎల్ కీర్య తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ రాజ్ ఈఎన్‌సీ ఆఫీస్‌లో అధికారులతోసమీక్షా సమావేశం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు



అక్షర విజేత ,గణపురం:

హైదరాబాద్ ఎర్రమంజిల్ లోని రాష్ట్ర పంచాయతీ రాజ్ ఈ ఎన్ సీ కార్యాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ ఎన్ సీ కనకరత్నం, ఎస్ఈ చక్రవర్తి, ఈఈ వెంకటేశ్వర్లు, పలువురు డీఈ లు, ఏఈ లతో కలిసి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సమీక్షా సమావేశంలో భూపాలపల్లి నియోజకర్గంలో పలు గ్రామాలల్లో జరుగుతున్న రోడ్ల అభివృద్ధి పనులు, పెండింగ్ పనుల పురోగతి, త్వరలో చేపట్టబోయే అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే అధికారులతో చర్చించారు. పెండింగ్ పనులను యుద్ధప్రాతిపదికన గుత్తేదారులతో నాణ్యతతో పూర్తి చేయించాలని ఎమ్మెల్యే సూచించారు.రంగాపురం , రేపాకపల్లి, గ్రామాల మధ్య కొత్తగా హైలెవల్ వంతెన అవసరం ఉందని ఎమ్మెల్యే ఈ ఎన్ సీ కి సూచించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని ఈఈ ని కోరారు. వెలుతుర్లపల్లి నుండి గుర్రంపేట వరకు డబుల్ రోడ్డు నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు.భూపాలపల్లిలో పంచాయతీ రాజ్ డివిజన్ కార్యాలయంతో పాటు రేగొండలో సబ్ డివిజన్ కార్యాలయం మంజూరు చేయాలన్నారు.

## నాచినపల్లి గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ బహిష్కరణ

జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పొదిల నరేష్

అక్షర విజేత దుగ్గొండి



కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి నిన్న టిఆర్ఎస్ లో చేరే క్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకుల పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదు కాంగ్రెస్ పార్టీ పేరు చెప్పుకొని ఆర్థికంగా రాజకీయంగా బాగుపడిన నీవు కాంగ్రెస్ పార్టీపైనే బురద జల్లడం విడ్డూరం యూత్ కాంగ్రెస్ నాయకుల శ్రమ కష్టం ఫలితంతో మీ భార్య ని సర్పంచిగా గెలిపిస్తే ఈరోజు కళ్ళు నెత్తికెక్కి యూత్ కాంగ్రెస్ నాయకుల పై వ్యంగంగా మాట్లాడడం చాలా దురదృష్టకరం నాచిన పెల్లి గ్రామంలోని గ్రూపు రాజకీయాలు మొదలుపెట్టి కాంగ్రెస్ పార్టీని తప్పుదోవ పట్టిస్తున్న క్రమంలో పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడం వల్ల పలుసార్లు గ్రామ నాయకులు కాంగ్రెస్ పార్టీ పెద్దలకు విజ్ఞప్తి చేశారు పెద్దలు మాజీ సర్పంచ్ చేసే వ్యతిరేక కార్యక్రమాలు మానుకోవాలని సూచించారు హెచ్చరించారు ఆయన దిక్కరించి కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిగా మారి ఉన్నందున కాంగ్రెస్ పార్టీ సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే ప్రస్తుతం ఎమ్మెల్యే పేరు చెప్పుకొని బాగుపడిన నువ్వు ఈరోజు ఎమ్మెల్యే పై అనుచిత వాక్యాలు చేయడం చాలా తప్పు తక్షణమే వ్యాఖ్యలు వెనకకు తీసుకోవాలి క్షమాపణలు చెప్పాలి కాంగ్రెస్కు మీ సేవలు 0 కానీ మీకు కాంగ్రెస్ పార్టీ చేసిన సేవలు ఎన్నో

కాంగ్రెస్ నాయకున్ని అని చెప్పుకొని లీడర్ గా ఆర్థికంగా రాజకీయంగా చక్కదిద్దుకొని ఈరోజు ఇలా నిందలు మోపడం ఎంతవరకు సమంజసము ఆత్మ విమర్శ చేసుకోవాలిఅయన రాజకీయ ప్రస్థాణం ఎలా ఐందో ఎవరి వాళ్ళ ఐయిందో ఆత్మవిమర్శ చేసేకోవాలివీరి అనుచిత వ్యాకలని యూత్ కాంగ్రెస్ తరుపునుండి తీవ్రంగా ఖండిస్తున్నాం

# ఆర్యవైశ్య సమాజానికి తక్షణమే క్షమాపణ చెప్పాలి

## ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా




అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :

ఆర్యవైశ్య సమాజాన్ని కించపరిచేల మాట్లాడినందుకు తక్షణమే క్షమాపణ చెప్పాలని ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా డిమాండ్ చేశారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం ఎన్నికల సందర్భంగా అధ్యక్షా పదవికి పోటీ చేస్తున్న ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా నగరంలోని ప్రెస్ క్లబ్ లో బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తన ప్రత్యర్థిగా పట్టణ సంఘ అధ్యక్ష పదవికి పోటీ చేస్తున్న అర్వపల్లి పురుషోత్తం గుప్త రెండు రోజుల క్రితం ఒక ప్రెస్ మీట్ నిర్వహించి ఓడిపోతున్నా అనే ఆవేశంలో నోటికొచ్చిన మాటలు మాట్లాడుతూ ఆర్యవైశ్య సమాజాన్ని అపహాస్యం చేసిందని మండిపడ్డారు. ఆర్యవైశ్య పట్టణ సంఘానికి ఒక ఘనమైన చరిత్ర ఉందని, ఆర్యవైశ్య కుటుంబాల అభివృద్దే లక్ష్యంగా సేవే పరమవధిగా నిర్ణయం తీసుకొని తమ ఫ్యానల్ సభ్యులు పట్టణ సంఘం ఎలక్షన్స్ లో పోటీ చేయడం జరుగుతుందని అన్నారు. ధన్ పాల్ అంటేనే నిజామాబాదు జిల్లాలో ఒక బ్రాండ్ ఉందని సేవకు మారు పేరుగా ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే చరిత్ర ఉన్న ఫ్యామిలీ నుండి వచ్చిన తను గతంలో నూతన వైశ్య ఉన్నత పాఠశాల అధ్యక్షునిగ,శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయ సంయుక్త కార్యదర్శిగా,రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ నందు పలు రకాల పదవులు నిర్వహించడమే కాకుండా 100 సంవత్సరాల చరిత్ర గల గోషాలా కోశాధికారిపని చేసిన నయ రూపాయి కరప్షన్ లేకుండా ఎన్నో సేవ కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. ఆర్యవైశ్య కుటుంబాలకు, సమాజానికి మరింత సేవచేసే అవకాశం కల్పించాలని జులై 6 తారీఖున జరిగే పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో తమ ఫ్యానల్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. పురుషోత్తం గెలిస్తే ఆర్యవైశ్య సమాజానికి ఏమి చేస్తారో చెప్పే క్లారిటీ లేక సంఘ ఎన్నికలకు రాజకీయ రంగు పులమాలని చూస్తున్నాడని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందుల ప్రభాకర్ గుప్తా, లాబిశెట్టి శ్రీనివాస గుప్తా, పెద్ది జగదీశ్వర్ గుప్తా, పబ్బ రాజగుప్త, బరుడువార్ అనిల్ గుప్తా, వీరమల్లి రమేష్ గుప్తా, దొంతుల రాజా ప్రతాప్ గుప్తా , ప్యానల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మున్నేరు కరకట్ట నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలి

కరకట్ట ఎత్తును వెడల్పును పెంచాలి.
సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్,యర్రా. శ్రీనివాసరావు డిమాండ్.



అక్షర విజేత ఖమ్మంః-

మున్నేరు కరకట్ట నిర్మాణాన్ని తొందరగా పూర్తి చేయాలి. కరకట్ట ఎత్తును వెడల్పును పెంచాలి అని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్,యర్రా శ్రీనివాసరావు లు అన్నారు. ఈరోజు సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో 35వ డివిజన్లో మోతీ నగర్ లో నిర్మాణం అవుతున్న మున్నేరు కరకట్టను సిపిఎం ప్రతినిధి బృందం పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై విక్రమ్,యర్రా శ్రీనివాసరావు లు మాట్లాడుతూ గత సంవత్సరం వచ్చిన వర్షాలకు మున్నేరు ఉప్పొంగి ఖమ్మం ప్రాంతంలో కాలవోడ్డు, మోతీ నగర్, బోక్కల గడ్డ, పంపింగ్వేల్ రోడ్డు, పెద్దమ్మ తల్లి గుడి ఏరియా, సుందరయ్య నగర్, ప్రకాష్ నగర్, ధంసలాపురం ఏరియాలో మొత్తం కూడా ఇండ్లలోకి నీరు చేరు తీవ్ర నష్టం జరిగిన సంగతి తెలిసిందే ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ముఖ్యంగా ఖమ్మం పట్టణంలో ఇంత నష్టం జరిగితే కేవలం 16,500 ఇచ్చి చేతులు దులుపుకుంది. వరదకు చాలా ఇండ్లు తీవ్రంగా దెబ్బతిని ఇంట్లో సామాన్లు మొత్తం ఆగం అయిపోయినాయి. సంవత్సరం కాలం గడుస్తున్న కరకట్ట నిర్మాణం పనులు పూర్తికాలేదు. పనులు నత్త నడక నడుస్తున్నాయి. ప్రజలు చాలామంది భయాందోళన గురవుతున్నారు. తొందరగా కరకట్ట నిర్మాణం పూర్తి చేయాలని కరకట్ట భూ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్టపరిహారాన్ని ఇవ్వాలి. భూ నిర్వాసితులకు ప్రభుత్వ స్థలం ఎన్నెస్పీ క్యాంపులో గాని వెలుగుమట్లలో గాని ఇండ్లు కట్టించి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాసరావు, సిపిఎం సీనియర్ నాయకులు బండారు యాకయ్య, సిపిఎం ఖమ్మం 3 టౌన్ కార్యదర్శి వర్గ సభ్యులు షేక్ సైదులు, షేక్ హి మామ్, సిపిఎం ఖమ్మం త్రీ టౌన్ నాయకులు వేల్పుల నాగేశ్వరరావు, షేక్ అమీనా, షేక్ ఖాసిం, డొంగోరోతు శంకర్, సిద్ధల రాజు, తమ్మినేని రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

-50 మందికి రూ. 11.24లక్షల మేరకు లబ్ధి.



అక్షర విజేత ఖమ్మంః-

ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు తన సిఫారసుతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి(సీ ఎంఆర్ ఎఫ్) చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి పంపిణీ చేశారు. ఖమ్మం, పాలేరు, మధిర, వైరా, సత్తుపల్లి నియోజకవర్గాలకు సంబంధించి మొత్తం 50 మందికి రూ.11.24 లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాంరెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి భరోసానిస్తూ.. వేగంగా చెక్కులు మంజూరు చేస్తోందని చెప్పారు. అర్హులందరికీ లబ్ధి చేకూరేలా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. ఇప్పటివరకు తన సిఫారసుతో అర్హులైన 1100మంది పేదలకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, పదుల సంఖ్యలో ఎల్ఓసీ పత్రాలు మంజూరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో.. కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కస్తూరిబా పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్

దల్తాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులతో సమావేశం



అక్షర విజేత బిచ్కుంద

కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండల కేంద్రంలోని కస్తూరిబా గురుకుల పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మున్సిపల్ కమిషనర్ ఖయ్యూం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కస్తూరిబా పాఠశాలలో నాణ్యత మైన విద్యతోపాటు, మంచి భోజనాన్ని అందించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఎలాంటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులకు హెచ్చరించారు. ఎలాంటి సమస్యలు ఉన్న తనను సంప్రదించాలని తెలిపారు. దల్తపూర్ గ్రామంలో ఇంద్రమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో, లబ్ధిదారుతో చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా సక్రమంగా నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, అధికారులు పాల్గొన్నారు.

## మెదక్ ఎంపీ రఘునందన్ రావును పరామర్శించిన మండల బిజెపి యువ నాయకులు అశోక సాదుల.!!



అక్షర విజేత, శివంపేట.

సికింద్రాబాద్ లోని యశోద హాస్పిటల్ లో కాలికి శస్త్ర చికిత్స చేయించుకొని చికిత్స పొందుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు ను హాస్పిటల్ లో పరామర్శించిన భారతీయ జనతాపార్టీ శివంపేట మండల యువ నాయకులు అశోక్ సాదుల బీజేపీ సీనియర్ నాయకులు వెల్మకన్న మాజీ సర్పంచ్ కాజీపేట రాజేంధర్ , హవేలీ ఘనపూర్ మాజీ మండల అధ్యక్షులు ఈర్ల రంజిత్ రెడ్డి తదితరులు పరామర్శించారు. అనంతరం రఘునందన్ రావు అశోక్ సాదులతో మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో శివ్వంపేట మండలంలోని ప్రతి గ్రామంలో గెలిచి బీజేపీ జెండాను ఎగరవేయాలని తెలిపారు అని అశోక్ సాదుల్లా అన్నారు. ఈ కార్యక్రమంలో నీలి నాగేష్ , చంద్రంగౌడ్ విశ్వ పాల్గొన్నారు.

## డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన బ్రెయిని స్టార్స్ స్కూల్ విద్యార్థులు

అక్షర విజేత ఖమ్మం:



డాక్టర్స్. డే సందర్భంగా బ్రెయినీ స్టార్స్ స్కూల్ విద్యార్థులు. నగరంలోని డాక్టర్స్ నీ కలిసి శుభాకాంక్షలు చెప్పడం జరిగింది సహకారనగర్ లో కలబ్రెయినీ స్టార్స్ మాంటిసోరి స్కూల్ విద్యార్థులు స్థానిక ప్రముఖ గైనోకాలజిస్ట్ డా బొల్లికొండ శ్రీదేవి ని, పిల్లల వైద్య నిపుణులు డా మలుసూర్ ఇలాహి ని, ప్రముఖ వైద్యులు డా అన్వర్ ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ జైనుల్ పాషా మాట్లాడుతూ కరోనా సమ యం లో డాక్టర్ లు చాలా బాగా పని చేశారని , వీరంతా కలిసి ప్రపంచని ఈ మహమ్మారి నుంచి కాపాడారాని, వీరంతా హీరో లు అని అన్నారు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపిన వారిలో శైలజ , మాధవి , సునీత , నగీన, సాన్వేత, దీక్షిత్, హర్షవర్ధన్, మణిదీప్ విద్యార్థులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పకడ్బందీ చర్యలు



## రోడ్డు భద్రతా కమిటీ సమావేశంలో కలెక్టర్, సీపీ వెల్లడి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సంబంధిత అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం జరిగింది. పోలీస్, రవాణా, ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాలను నిలువరించేందుకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన ఎన్ హెచ్ 44, ఎన్ హెచ్ 63 జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, చేపట్టాల్సిన చర్యలపై ఇదివరకటి సమావేశాల్లో తీసుకున్న అన్ని నిర్ణయాలు అమలు అయ్యేలా.చూడాలన్నారు. ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించి, వాటికి పరిష్కారం, ప్రత్యామ్నాయాలు అమలు చేస్తే చాలా వరకు ప్రమాదాలకు అడ్డుకట్ట పడుతుందని అన్నారు. ఈ దిశగా పోలీస్, ఆర్ అండ్ బీ, రోడ్ ట్రాన్స్పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు చేపట్టిన ఫలితంగా 2023 సంవత్సరం నుండి పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గుతూ వస్తున్నాయని అన్నారు. అయితే మరింత మెరుగైన చర్యలు తీసుకోవాలని, తద్వారా విలువైన నిండు ప్రాణాలు కాపాడినట్లు అవుతుందని సూచించారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరిచేసేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు, లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ పట్టణాల్లోని ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. రోడ్లను ఆక్రమించుకుని బోర్డులు వంటి వాటిని ఏర్పాటు చేసిన దుకాణ యజమానులకు నోటీసులు జారీ చేసి వాటిని తొలగించాలని, రోడ్లపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చూడాలన్నారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న వంటి వ్యవసాయ పంటలను ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. జాతీయ రహదారులు, ప్రధాన మార్గాలలో ఎక్కడబడితే అక్కడ వాహనాలు నిలుపకుండా పర్యవేక్షణ జరపాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రతి సమస్యను పరిష్కరిస్తాం

**ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే**
**సమస్యల పరిష్కారానికి అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే.**



**అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.**

వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ఫోన్ ఇన్ కార్యక్రమం ద్వారా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు.తన దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచిస్తూ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా పలు గ్రామాల నుంచి ఫోన్ ద్వారా తమ సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే కి వివరించారు.ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, మురుగు కాలువలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, హిందూ స్మశాన వాటిక స్థలం కేటాయింపు, వనపర్తి జిల్లా కేంద్రం చుట్టూ అభివృద్ధి చేసే విధంగా చర్యలు, పీర్లగుట్ట చదును, లాంటి అనేక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకోవడం అందుకు ఆయన సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కార కోసం వెంటనే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఒక్కరు తనను ఒక కుటుంబ సభ్యుని లాగా భావించాలని తనతో నేరుగా మాట్లాడి సమస్యలను వరించవచ్చునని ఆయన సూచించారు.

# ఏకగ్రీవంగా నూతన ముదిరాజ్ సంఘము అధ్యక్షుల ఎన్నిక

**నూతన ముదిరాజ్ సంఘము అధ్యక్షులకు సన్మానం**
**బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్యముదిరాజ్**



**అక్షర విజేత గజ్వేల్**

మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో ముదిరాజ్ సంఘము ఆధ్వర్యంలో నూతన ముదిరాజ్ సంఘం అధ్యక్షులుగా గుర్రాల స్వామి ఉపాధ్యక్షులు మీసాల జహంగీర్ ప్రధాన కార్యదర్శి పుట్ట కిష్టయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులను బిఆర్ఎస్ పార్టీ సినియర్ నాయకులు తుమ్మల కనకయ్యముది రాజ్ మత్స్య శాఖ సంఘము చైర్మన్ పుట్ట దయానంద్ శాలువుతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాల్ నర్సయ్య, సత్తయ్య, నర్సింలు, విఠల్, సతీష్,కిష్టయ్య సత్యనారాయణ, జహంగీర్,ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జవహర్ నగర్ ప్రజాసమస్యలపై మహాధర్నా కార్యక్రమం చేపట్టనున్న ఈటెల రాజేందర్



**అక్షర విజేత,కాప్రా జవహర్ నగర్:**

మేడ్చల్ జిల్లా కాప్రా మండలం జవహర్ నగర్ మున్సిపల్ పరిధిలోని మేడ్చల్ రూరల్ జిల్లా అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్ మాజీ అధ్యక్షులు పట్లోళ్ల విక్రం రెడ్డి మరియు ఇన్చార్జ్ ఏనుగు సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో జవహర్ నగర్లో అనేక సమస్యలపై బాదితలు వచ్చి ఈటెల రాజేందర్ కు నేరుగా తమ సమస్యను గురించి తెలియజేసి వినతిపత్రంలు ఇవ్వడం జరిగింది.ప్రతి సమస్యపై అధికారులతో చర్చించి వారు సమస్యను పరిష్కరించకపోతే పోరాటమేని అధికారులకు, అధికారపార్టీలకు ప్రజల సమక్షంలో హెచ్చరిస్తూ తెలియచేసారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి భూమి పూజ

**మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి**



**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మునిసిపల్ 17 వ వార్డ్ లో మహతి ఆడిటోరియం వెనకాల మూట్రాజ్ పల్లి రోడ్ పక్కన బుధవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసిన గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే ప్రభుత్వంకాంగ్రెస్ అని నిరుపేదలకు సొంతింటి కల నెరవేర్చే విధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దారఖాన్, 17వ వార్డు ఇన్చార్జ్ జాకీర్ షరీఫ్, టౌన్ ప్రెసిడెంట్ మునగ రాజు, నక్క రాములు ఆంజనేయులు, జహంగీర్ భాయ్ ,మండల్ ప్రెసిడెంట్ సుఖేందర్ రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుంటుక శ్రీను, అజార్, శివులు, హసన్, ఉడెన్ శ్రీనివాస్ రెడ్డి, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# సైన్సను ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవాలి




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

మారుతున్న కాలానికి అనుగుణంగా చట్టాలను, సైన్స్ ను ఇన్వెస్టిగేషన్ టూల్ గా మార్చుకోవాలని పోలీస్ కమిషనర్ సాయి చైతన్య సూచించారు. నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో కార్యాలయంలో జోన్ 2 బాసర లెవల్ పోలీస్ డ్యూటీ మీట్ - 2025కార్యాక్రమం (నిజామాబాద్,జగిత్యాల్,నిర్మల్,అదిలాబాద్ జిల్లాలు) పోలీస్ డిపార్ట్మెంట్ లో పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను పోలీస్ కమిషనర్ సాయి చైతన్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తమను తాము మెరుగుపరుచుకుని ఉత్తమ ప్రతిభ కనబరచడం కోసం తద్వారా కన్వెన్షన్ పెంచడం కోసం ఈ పోటీలు ఉపయోగపడతాయని తెలిపారు. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుంది అని తెలిపారు.ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) బస్వారెడ్డి,అదనపు డి.సి.పి (ఎఆర్) రామ్ చందర్ రావ్,సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ,జగిత్యాల్,నిజామాబాద్,నిర్మల్ ,అదిలాబాద్ సి.ఐలు ఎ,ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

# కేర్ డిగ్రీ కళాశాలలో ప్రాంగణ నియామకాలకు అనుహ్య స్పందన



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :**

నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళాకు ఉద్యోగార్థుల నుండి అనూహ్య స్పందన వచ్చింది. దాదాపు 300 మంది ఇంటర్వ్యూలకు హాజరు కాగా అందులో నుండి దాదాపు 40మందిని వివిధ ఉద్యోగాలకు సెలెక్ట్ చేయడం జరిగిందని కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తెలిపారు. ఇంటర్వ్యూలో వరుణ్ మోటార్స్, వైసిస్ క్లౌడ్ టెక్నాలజీస్, ముత్తూట్ ఫైనాన్స్,అపోలో ఫార్మసీ, జిఆర్ సర్వీసెస్,2050 హెల్త్ కేర్ సర్వీసెస్, హెచ్ డి బి ఫైనాన్షియల్ సర్వీసెస్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. మ్యాజిక్ బస్సు ఫౌండేషన్ నుండి రమేష్, నరేష్ లు ఈ జాబ్ మేళాను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ నరాల సుధాకర్ తో పాటు కళాశాల ప్రిన్సిపాల్ బాలకృష్,నరేష్,శంకర్,సందేష్,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్ రెడ్డి



**అక్షర విజేత, ఏర్గట్ల :**

తెలంగాణ రాష్ట్ర కోపరేటివ్ యూనియన్ లిమిటెడ్ చైర్మన్ నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మనాల మోహన్ రెడ్డి మండలంలోని తడపాకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు జింక అనిల్, జింక అన్వేష్ వాళ్ల నాన్న ఆరోగ్యం బాగాలేక ఇటీవల మరణించి నందున వారి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏర్గట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సోమదేవరెడ్డి బాల్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అడెం గంగాప్రసాద్ ఏర్గట్ల మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రేండ్ల రమేష్, తాజా మాజీ జెడ్పిటిసి గుల్లే రాజేశ్వర్ ఎండి మునీర్ రవి రెడ్డి, దిబ్బ శీను, లింగారెడ్డి, శాంసన్, గజేందర్, రొక్కెడ సంజీవ్, లూన సాయన్న, తుపాకుల శ్రీనివాస్ గౌడ్, దొబ్బల మహేష్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్**

**అక్షర విజేత గజ్వేల్:**

సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామంలో గడ్డం ఇదయ్య అనారోగ్యంతో బాధపడుతూ వారం రోజుల క్రితం మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల కనకయ్య ముదిరాజ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి వారి ఖర్చుల నిమిత్తం 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు భాస్కర్,ఆశయ్య జీవన్, శంకర్, సత్తయ్య ఉన్నారు.



## జూలై 9న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో ఆశాల భాగస్వామ్యం..

-మల్లాపూర్ యూపీఎచ్‌సిలో సమ్మె నోటీసు అందజేసిన ఆశాలు..



అక్షర విజేత, మల్లాపూర్:

జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో మల్లాపూర్ యూపీఎచ్ సి పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లు పాల్గొనబోతున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో సమ్మె నోటీసును మల్లాపూర్ మెడికల్ ఆఫీసర్‌కు ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకురాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్(సిఐటియు)నాయకురాలు లత మాట్లాడుతూ.. శతాబ్దాలుగా కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేయడం, వాటి స్థానంలో యజమానులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లు తీసుకురావడం ఆందోళనకరం అని అన్నారు. ఈ కోడ్‌లు అమలైతే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టమవుతుందని, కార్మికులఐక్యతశక్తినిదెబ్బతీయడానికి, అలాగే ఉద్యోగ భద్రత, ఉపాధి అవకాశాలపై ప్రభావం పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దేశంలోని పరిస్థితులపై సమీక్ష తర్వాత, వివిధ కార్మిక సంఘాలు, స్వతంత్ర సమాఖ్యలు, అసోసియేషన్లు కలిసి జూలై 9వ తేదీన సార్వత్రిక సమ్మెకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. మండల కేంద్రంలో జరగబోయే నిరసన ప్రదర్శనలో ఆశా వర్కర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని ఆమెపిలుపునిచ్చారు. సమ్మె నోటీసు అందజేసిన సందర్భంగా మల్లాపూర్ ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం 13వార్డు అధ్యక్షులుగా పున్న వెంకటేష్ నియామకం



అక్షరవిజేత,దేవరకొండ

జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మున్సిపల్ 13వ వార్డు అధ్యక్షులుగా పున్న వెంకటేష్ నేత నియామకం జాతీయ బీసీ సంక్షేమ సంఘం దేవరకొండ మున్సిపాలిటీ 13వ వార్డు అధ్యక్షులుగా పున్న వెంకటేష్ నేత నుజాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా పున్న వెంకటేష్ నేత మాట్లాడుతూబీసీల అభ్యున్నతి కోసం 42 శాతం రిజర్వేషన్ సాధనకై కృషి చేస్తానని బీసీల సమస్యలను , బీసీలను క్షేత్రస్థాయిలో సమన్వయం చేస్తూబీసీల ఐక్యత కోసం అహర్నిశలు కృషి చేస్తానని అని అన్నారు. తన ఎన్నిక కోసం సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండలం, పట్టణ నాయకులకు,అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీతాఫల్మండి డివిజన్లో జయహెూ ఉత్సవంగా జరుపుకున్న బీజేపీ శ్రేణులు



అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్. రామచంద్ర రావు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా బుధవారం సీతాఫల్మండి డివిజన్‌లో ప్రత్యేక వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద పటాకులు కాల్చి, స్వీట్లు పంపిణీ చేస్తూ బీజేపీ కార్యకర్తలు హర్షాతిరేకాలతో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ సీతాఫల్మండి డివిజన్ అధ్యక్షుడు ఈ.వి. నరేష్ మాట్లాడుతూ పార్టీని ప్రజల్లోకి మరింత చొప్పించేందుకు రాష్ట్రాధ్యక్షుడిగా ఎన్. రామచంద్ర రావు నూతన ఉత్సాహాన్ని తీసుకురావడం ఖాయమని అన్నారు. ఆయన నాయకత్వంలో బీజేపీ మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లాకు చెందిన ప్రముఖ నాయకులు రాచమల్ల కృష్ణమూర్తి, కనకట్ల హరి, నాగేశ్వర్ రెడ్డి, ప్రభు గుప్తా, అంబాల రాజేశ్వరరావు, అజయ్ నాయుడు, సంపత్, ఆకారం రమేష్, వేణుగోపాల్ చారి, రమేష్ గౌడ్, దైవప్రసాద్, నరహరి, ప్రధాన కార్యదర్శులు సురేష్, ప్రభు, కిట్టు,రేవంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సిసి రోడ్ల నాణ్యతపై దృష్టి సారించాలి



- సీసీ రోడ్ల నాణ్యత లోపం.
- అధికారుల పర్యవేక్షణ లోపం.
- రోడ్డుపై బైఠాయించి సిపిఐ నిరసన.
- నాణ్యమంతంగా నిర్మించాలని డిమాండ్.
- సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్.

అక్షర విజేత వనపర్తి ప్రతినిధి.

వనపర్తి పట్టణంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులు రూ. 55 కోట్ల తో నిర్మిస్తున్న సిసి రోడ్ల నిర్మాణ పనులు కొన్ని వార్డుల్లో నాసిరకంగా ఉన్నాయని సిపిఐ ఆధ్వర్యంలో 20వ వార్డులో కంకర రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. పట్టణంలో 19 ,20 వార్డుల్లో నిర్మిస్తున్న రోడ్లను పరిశీలించారు. పనులు జరుగుతున్న తీరును ప్రజలను అడిగి తెలుసుకొని అసంతృప్తి వ్యక్తం చేశారు. నాసిరకం రోడ్లకు బాధ్యులైన కాంట్రాక్టర్లు, అధికారులపై చర్యలు తీసుకోవాలని, రోడ్డు నాణ్యవంతంగా నిర్మించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ కార్యదర్శి రమేష్,మాట్లాడారు. కాంట్రాక్టర్లు పనులు నాసిరకంగా రోడ్డును నిర్మించటం దారుణం అన్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ప్రజలు సైతం రోడ్ల నిర్మాణంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారన్నారు. 19, 20 వార్డుల్లో రోడ్ల నిర్మాణానికి రెడీమిక్స్ సరిగా వేయకుండా మురుగునీరు పారిన నాసిరకం మట్టిని ఉపయోగిస్తున్నారు అన్నారు. 40ఎఎ,30ఎఎ, కంకర మందం నిబంధనలకు అనుగుణంగా లేదన్నారు. పోసిన లూజ్ మట్టి పైన రోలర్ తిప్పటం లేదన్నారు. ప్రజల ప్రయోజనం కోసం కాకుండా కాంట్రాక్టర్లకు లాభాలు చేకూర్చేందుకు పనులు చేసినట్లు ఉందన్నారు. ఫోన్లో పర్యవేక్షణ అధికారులను నాణ్యత లోపంపై ప్రశ్నిస్తే అన్ని సవ్యంగ జరుగుతున్నాయనిని సమాధానం చెప్పుతున్నారన్నారు. కాంట్రాక్టర్లకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని విమర్శించారు. నాసిరకంగా జరిగిన పనులకు బిల్లులు నిలిపివేయాలని. వేసిన నాసిరకం రోడ్లను తొలగించి, వేరే కాంట్రాక్టర్ తో నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా రోడ్లు వేయించాలన్నారు. ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి రోడ్ల నాణ్యత పై దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ జరుగుతున్న పనులను పరిశీలించాలని కోరారు. పనులు జరుగుతున్న తీరుపై కాంట్రాక్టర్లు అధికారులతో సమీక్షనిర్వహించాలన్నారు. ఇదే పద్ధతిన నాసిరకంగా సాగితే సిపిఐ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామన్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు గోపాలకృష్ణ,భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్న కురుమన్న,రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పృథ్వీనాదం, సిపిఐ పట్టణ మాజీ సహాయ కార్యదర్శి ఎర్రకురుమన్న, , అరవిందు,భాను ప్రకాష్, బిఆర్ఎస్ నాయకులు బొడ్డుపల్లి సతీష్, స్వామి,వెంకటయ్య, అలివేల పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు

శంకుస్థాపన కార్యక్రమంలో
ఎమ్మెల్యే కోరం కనకయ్య, రాంరెడ్డి గోపాల్ రెడ్డి,
మేకల మల్లిబాబు యాదవ్





అక్షర విజేత కామేపల్లి:

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అవుతాయని, ప్రస్తుతం రానివాళ్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దశలవారీగా ఇండ్లతోపాటు కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన పథకాలు మంజూరు అవుతాయని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రా%శీ% రెడ్డి గోపాల్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, గింజల నర్సిరెడ్డి అన్నారు. బుధవారం నాడు కామేపల్లి మండలంలోని రాయగూడెం, బర్లగూడెం, గోవింద్రాల తదితర పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ప్రధాన సంక్షేమ కార్యక్రమాలైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శంకుస్థాపన అనంతరం మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అక్రమాలు వలన ఎంతో లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రజా సంక్షేమం కోసం మేనిఫెస్టోలో ప్రకటించిన పథకాలను అమలు చేస్తూ ఉందని, గత ప్రభుత్వం ఏమి చేయలేక పోయినప్పటికీ, ప్రజలు ఎక్కడ మరిచిపోతారు అని భయంతో తమ ఉనికిని కాపాడుకోవడానికి ప్రతిసారి కాంగ్రెస్ పార్టీని విమర్శిస్తుందని, దీనికి దీటుగా రాబోయే స్థానిక సంస్థలు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తమ సత్తా చూపాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ రవీందర్, గింజల నర్సిరెడ్డి, జగన్నాథ్ రెడ్డి, తోటకూరి శివయ్య, ధనియాకులహనుమంతరావు,మాలోత్ సరిరామ్ నాయక్ , మాజీ ఎంపీపీ జరపల లక్ష్మణ్, మద్దినేని రమేష్, నల్లమోతు లక్ష్మయ్య,దమ్మాలపాటి సత్యం,చింటూ నాయక్ బొడ్డు లక్ష్మీనారాయణ బావ్ సింగ్ ఆలోత్ మోహన్, గుగులోత్ రవి, పర్మిశెట్టి సాంబయ్య లకావత్ రాములు, బానోతు ధాన్య, ఆలెం రవి గోపిరెడ్డి కోల వెంకటేశ్వర్లు, జక్కంపూడి వెంకటేశ్వర్లు చల్ల మల్లయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు అధికారులు అనధికారులు ప్రజాప్రతినిధులు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలవడం ఖాయం

పేద ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
ఇందిరమ్మ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ
సీనియర్ నాయకులు ఎండి ఏరాజ్ పాషా

అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి



వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు పెద్ద సంఖ్యలో గెలవడం ఖాయమని మోమిన్ పెట్ ఇందిరమ్మ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి ఎరాజ్ పాషా అన్నారు. బుధవారం మోమిన్ పేట్ ఇందిరమ్మ కమిటీ మెంబర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఎండి ఏరాజ్ పాషా మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఆలోచించే ప్రభుత్వమని కొనియాడారు. రైతుల క్షేమం కోసం రైతు రుణ మాఫీ, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీ, రైతు భరోసా, సన్న వడ్లకు 500 బోనస్, సంవత్సర కాలంలోనే 55 నేల ప్రభుత్వ ఉద్యోగాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ప్రజల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని అన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలందరూ కాంగ్రెస్ వైపే ఉంటారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## భాగ్యనగర అమ్మవార్ల దర్శన యాత్ర




అక్షరవిజేత, దేవరకొండ

దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఆషాడ మాసం పురస్కరించుకొని భాగ్య నగర అమ్మవార్ల దర్శన యాత్ర పేరుతో ప్రత్యేక డీలక్స్ బస్ నడిపిస్తున్నట్లు డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు బుధవారం తెలిపారు. దేవరకొండ నుంచి ప్రతి మంగళ, శుక్ర, శనివారాల్లో ఉదయం నాలుగు గంటలకు బయలుదేరి రావిర్యాల శ్రీ సూర్యగిరి ఎల్లమ్మ తల్లి దేవాలయం, గోల్కొండ శ్రీ జగదాంబ మహంకాళి దేవాలయం, జూబ్లీహిల్స్ శ్రీ పెద్దమ్మ తల్లి దేవాలయం, బల్కంపేట శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం, సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి దేవాలయం, కొత్తపేట శ్రీ అష్టలక్ష్మి దేవాలయం ఆరు దేవాలయాలను ఒకే రోజు దర్శించుకునే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ప్రయాణ చార్జీ రూ.800 నిర్ణయించినట్లు తెలిపారు. డిపో పరిధిలోని భక్తుల కోసం ఎంతో పవిత్రమైన ఆషాడ మాసంలో అమ్మవార్ల దర్శనం కోసం ప్రత్యేకంగా బస్సులను ఏర్పాటు చేసిందని పేర్కొన్నారు. ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనివివరాలకు 9949026631,7382833070,9666599890, నంబర్లను సంప్రదించాలని కోరారు.



# రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ అడిగితే అక్రమ అరెస్టులా?

-విద్యార్థుల ఆకలి కేకలు,ఆర్తనాదాలు వినపడవా ముఖ్యమంత్రి వారికి

-గోకనపల్లి మస్తాన్ పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి





అక్షర విజేత ఖమ్మం:-

ఎస్ ఆర్ అండ్ బి జి ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రాంతంలో విద్యార్థులతో మానవ హారం చేయడం జరిగింది.. తుమ్మల క్యాంప్ ఆఫీస్ వైపు వెళ్తున్న క్రమంలో అరెస్టు చేయడం జరిగింది..ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్.ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎసు యూ ఇచ్చిన 72 గంటల కాలేజీల బంద్ మొదటిరోజు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా విజయవంతమైంది. విద్యార్థులు, విద్యా సంస్థలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా పి డి ఎస్ యుఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గోకినపల్లి మస్తాన్ ు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరిచి విద్యార్థులు ఆకలి కేకలు, ఆర్తనాదాలు వినాలని హితవు పలికారు. పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్స్ తక్షణమే విడుదల చేయాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్టు చేయడం తగదన్నారు. అరెస్టులతో విద్యార్థి ఉద్యమాన్ని అణిచి వేస్తామనుకుంటే గత పాలకులకు పట్టిన గతే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కూడా పడుతుందన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉండి కూడా విద్యార్థులకు చేసింది శూన్యమన్నారు. రియంబర్స్మెంట్ విడుదల కాక బడ్జెట్ కాలేజీ లన్ని మూసువేతకు గురవుతున్నాయని వాటి స్థానాల్లో కార్పొరేట్ డిగ్రీ కాలేజీలు వస్తున్నాయన్నారు. వీటిల్లో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని అన్నారు. వీటి ద్వారా డిగ్రీ విద్య పేద విద్యార్థులకు అందకుండా పోయే ప్రమాదం ఉందన్నారు. ర్యాంకుతో సంబంధం లేకుండా ఇంజనీరింగ్ డిగ్రీ వివిధ ప్రొఫెషనల్ విద్యా చదువుకునే పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు పూర్తి రియంబర్స్మెంట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ విద్యా సంవత్సరానికి కాలేజ్ అకౌంట్లో రియంబర్స్మెంట్ వేస్తామని ముందే డబ్బులు కట్టించుకుంటున్నారని దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. రియంబర్స్మెంట్ పథకాన్ని ఎత్తివేసే కుట్రకు రేవంత్ రెడ్డి సర్కార్ పాల్పడుతుందన్నారు. వెంటనే రియంబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులను, మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు. ఉదయ్ కిరణ్అజయ్ సందీప్ అనిల్ గోపి పాల్గొన్నారు.

# దుస్తులు పంపిణీ



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండలంలోని కందికట్కూరు గ్రామంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు సహకారంతో పాఠశాలలో ఉన్న 90 మంది విద్యార్థులకు ఆట దుస్తులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలని, చక్కని క్రమశిక్షణతో, విలువలతో కూడిన నడవడికను అలవర్చుకోవాలని తెలిపారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే గురువులు సూచించిన మార్గంలో నడవాలని, చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని సూచించారు. పదవ తరగతి విద్యార్థులు పాఠశాల స్థాయిలో మొదటి, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి నగదు బహుమతిని ప్రకటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లంతకుంట మండల విద్యాధికారి మాట్లాడుతూ ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వరరావు గురించి మాట్లాడుతూ అనేక సామాజిక కార్యక్రమాలు చేస్తున్న, పాఠశాల అభివృద్ధిలో భాగమైన ఇలాంటి వ్యక్తులను పిల్లలు మార్గదర్శకంగా ఉపయోగించుకోవాలని జీవితంలో మీరు కూడా మంచి స్థానాల్లో ఉండాలని సూచించారు. ఆట దుస్తులు అందించిన వెంకటేశ్వరరావు ధన్యవాదాలు తెలియచేస్తు పాఠశాల తరపున చిరు సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ప్రవీణ్, సుల్తానా, మల్లారెడ్డి, శంకరయ్య, రమాదేవి, రాజ్కుమార్, సాంబయ్య, సదానందం విద్యార్థులు, పాల్గొన్నారు.

# గోరింటాకు సంబరాలు



అక్షర విజేత ఇల్లంతకుంట:

మండల కేంద్రంలో బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గోరింటాకు (మెహంది) సంబరాలు ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈ పోటీలలో విద్యార్థినీలు (బాలికలు) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు ప్రేమలత మాట్లాడుతూ ఆషాడమాసం లో ఎక్కువగా ఆడపిల్లలు,మహిళలు అందరూ గోరింటాకును ఇష్టంగా పెట్టుకుంటారు అని తెలియజేశారు. ఉపాధ్యాయురాలు మంజుల మాట్లాడుతూ గోరింటాకు చల్లదనానికి, ఆరోగ్యానికి మంచిదని, కేవలం చేతులకే కాకుండా, నెరిసిన తెల్లవెంట్రుకలకు కూడ ఉపయోగపడుతుందని, స్వచ్ఛమైన గోరింటాకు (మైదాకు )ను వాడాలనికోన్ లను, ఇతర రసాయన పదార్థాలతో చేసినవి వాడోద్దని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లత, పుష్పలత, సునిత, కవిత,స్వప్న, సరిత,సుజాతాదేవి, మహేశ్చంద్ర, రమణారెడ్డి,ప్రదీప్ రెడ్డి,అనిల్ కుమార్, సంపత్ రావు,సత్తయ్య, ఫయాజ్ అహ్మద్, విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ వితరణ

అక్షర విజేత ఇల్లంతకుంట:

లయన్స్ క్లబ్ బాలాజీ నగర్ (డిస్టిక్ 320జి ) దశాబ్ది ఉత్సవాలు 2016 -2025 లో భాగంగా మండలంలోని కందికట్కూరు గ్రామంలో బుధవారం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (ఎస్సీ కాలనీ )పాఠశాలలో లైన్స్ క్లబ్ బాలాజీ నగర్ కరీంనగర్ వారు విద్యార్థులకు 15 వేల రూపాయల విలువగల స్కూల్ బ్యాగ్స్ వితరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ వారు మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పాఠశాలలో హాస్పిటల్స్ లో వివిధ రకాలుగా సహాయ సహకారాలు అందించడం జరుగుతుందని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి, ఉపాధ్యాయులు అనువోజు రాజు, లయన్స్ క్లబ్ బాలాజీ నగర్ డిస్టిక్ 320 జి ప్రతినిధులు లయన్ ఏ రవీందర్ రెడ్డి,లయన్ బద్దం మల్లారెడ్డి, ఉపాధ్యాయులు లయన్ జైపాల్ రెడ్డి,తల్లిదండ్రులు,విద్యార్థులు, పాల్గొన్నారు.



# జూలై 7న ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ జెండా ఎగురవేయాలి

జూలై 7న ఎం ఆర్ పి ఎస్ 31వ వార్షికోత్సవం

మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ



అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి

ప్రతి గ్రామంలో జూలై 7న ఎమ్మార్పీఎస్ జెండాను ఎగరవేయాలని మహాజన సోషలిస్ట్ పార్టీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు పి ఆనంద్ మాదిగ అన్నారు. బుధవారం ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినాన్ని పురస్కరించుకొని స్థానిక వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆనంద్ మాదిగ ఆఫీస్ నందు మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ వికారాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి పెద్దింటి మధు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ జూలై 7న 31వ ఎంఆర్పిఎస్ ఆవిర్భావ దినానికి ఒక ప్రత్యేకత ఉందని అన్నారు. ప్రతి సంవత్సరం లక్ష్యాన్ని చేరుకోకుండా ఉద్యమ స్ఫూర్తితో ఆవిర్భావ దినాన్ని జరుపుకున్నామని , ఈ సంవత్సరం ఎమ్మార్పీఎస్ లక్ష్యమైనటువంటి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను సాధించుకున్నామని అన్నారు. ఒక పండుగ వాతావరణంగా ఎమ్మార్పీఎస్ సమాజంలో కుల మతాలకతీతంగా సాధించి పెట్టినటువంటి ఎన్నో సంక్షేమ పథకాలు అయినటువంటి ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, వృద్ధులు వితంతువుల పెన్షన్స్, వికలాంగుల పెన్షన్స్ వికలాంగుల చట్టం 33 ఫాస్ట్ ట్రాక్ కోర్టులూ చట్టసభల్లో మహిళలకు ప్రాతినిథ్యం, రేషన్ కార్డు పైన సరిపడేంత బియ్యం పథకం ఇలాంటి ఎన్నో సమస్యలకు పరిష్కారం చూపించినటువంటి సంఘం ఎమ్మార్పీఎస్ సంఘం అని కొనియాడారు. మహా జననేత పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ అలుపెరగకుండా ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎన్ని అవమానాలు వచ్చినా ఎన్ని కుట్రలు చేసినా వాటికి ఎక్కడ అలిసిపోకుండా సొలసిపోకుండా ఆగకుండా, ముందుకు నడిచిన ధీరుడే మందకృష్ణ మాదిగ అని అన్నారు. ఈ జూలై 7 మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినాన్ని జరుపుకోవాలని పథకాల గురించి సమాజంలో అన్ని వర్గాల ప్రజలకు సంబంధించిన పథకాలు అవి కావున అందరికీ వాటి పైన వివరిస్తూ ప్రతి గ్రామాన జెండా దిమ్మెలు నిర్మించి జెండా ఎగరవేయాలని అన్నారు. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలకు పిలుపునివ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో దారూర్ మండల నాయకులు రాజు, ఎంఎస్ఎఫ్ వికారాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి మధు, మనీ, నవీన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# వనజీవి రామయ్య జయంతి వేడుకలు

-దరిపల్లి అనంరాములు కాలేజీలో మొక్కల 'వన -మేళా'



అక్షర విజేత ఖమ్మం:-

దరిపల్లి అనంతరాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో, ప్రకృతి ప్రియుడు, వనాల రక్షకుడు వనజీవి దరిపల్లి రామయ్య జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డా. దరిపల్లి కిరణ్ స్వయంగా మొక్కలు నాటారు. అనంతరం, వనజీవి రామయ్య జీవితం, సేవా స్ఫూర్తి, పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయన పట్టుదల గురించి విద్యార్థులతో వివరంగా చర్చించారు.

**వనజీవి రామయ్య గురించి:**

వనజీవి రామయ్య తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లా, రెడ్డిపల్లి గ్రామానికి చెందినవారు. పర్యావరణ పరిరక్షణను తన జీవిత లక్ష్యంగా ఎంచుకున్న రామయ్య , వేలాది చెట్లను స్వయంగా నాటి, లక్షలాది విత్తనాలను ప్రజల్లో పంచారు. సైకిల్పై తిరుగుతూ గ్రామాల్లో మొక్కల ప్రాముఖ్యతను చాటారు. ఆయనకు 2017లో భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ అవార్డు లభించింది.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని మొక్కలు నాటి, రామయ్య ఆశయాలను కొనసాగించాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ విధంగా పర్యావరణాన్ని కాపాడాలన్న బాధ్యతను విద్యార్థుల్లో కలిగించేందుకు ఈ జయంతి వేడుకలు ప్రేరణగా నిలిచాయి.కళాశాల ప్రిన్సిపల్ డా. కిరణ్ మాట్లాడుతూ "మొక్కలు నాటి, వాటిని సంరక్షించడమేవారి కి నిజమైన గౌరవార్థం. రామయ్య ఆశయాలను ప్రతి విద్యార్థి ఆచరించి అందుకు మనం కృషి చేయాలి" అని తెలిపారు.దరిపల్లి అనంతరాములు కాలేజీ పర్యావరణం పట్ల తమ నిబద్ధతను చాటిచెప్పుతూ, ప్రతి సంవత్సరం ఈ జయంతిని ఘనంగా జరుపుకుంటామని తెలిపింది.



